REGISTERED No. 1118.

విడిప్రతిక అణా

అ ను బ ం ధ ము

# ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 10-9-39 ఆదివారము MADRAS, SUNDAY SEPTEMBER 10, 1939 { No. 140

34531

# యుద్ధశాంతికై జర్మనీ సంసిద్ధత

## వార్సావద్ద యుద్ధము

### జర్మను లెంతవరకు ప్రవేశించిరి ?

లండను, సెప్టెంబరు 10:—

నైరృతి దిశనుండి జర్మనుసేనలు వార్సాలో ప్రవేశించెనని జర్మను సేనాధికారులు జర్మను రేడియోలో ప్రకటించిరి.

లండను, సెప్టెంబరు 9:—

పోలండునుండి వచ్చిన వార్తలనుబట్టి జర్మనులు వార్సా నగరంలో ప్రవేశింపలేదు. వార్సా నగరం చుట్టుప్రక్కల నున్న వార్సా నగర పశ్చిమభాగమునకు 5 మైళ్ల దూరములో ఈశాన్య దిశను, నైరృతి దిశనుఉన్న చుట్టుప్రక్కల ప్రదేశాలలో నడివీధులలో జర్మనుసేనలు, పోలండు సేనలు కలిసి పోరాడుచున్నవి.

బర్లిను, సెప్టెంబరు 9:—

జర్మను ప్రభుత్వాధికారులు యీ క్రిందితిగా ప్రకటించినారు.

పోలెండులోను పొజ్నాను పరగణాను పోరాటం లేకుండానే జర్మనుసేనలు ఆక్రమించెను.

పోలండుసేనలు వెనుకకు మరలి ఏయే మార్గముల వెంట పారిపోవుచున్నారో ఆ మార్గములను అనగా విశ్చులానదికి తూర్పునను, పడమరను కూడా నిన్న జర్మనుసేనలు అడ్డగించినవి. కాని, సాండోమిర్జు కు వార్సాకు మధ్యనిమ్నలానది మీదనున్న వంతెనమీదుగా పారిపోవుచున్న పోలండు సైనికులు మాత్రం అడ్డగింపబడలేదు. పోలెండుయొక్క విమానదళము విశేషంగా యుద్ధరంగంలో కన్పించలేదు.

జర్మనీయొక్క పడమటివైపున ఫ్రాన్సు సరిహద్దులవద్ద జర్మను ప్రాంతంలోనికి రెండు ఫ్రెంచివిమానములు జర్మనులచే పడగొట్టబడెను.

లండను, సెప్టెంబరు9:—

పోలండువార్త యీ క్రిందితిగా ప్రకటించుచున్నది. వార్సానగరం జర్మనుల వశమైనదను మాట శుద్ధాబద్ధము. జర్మనులు వెనుకకు తగుమడిరి. వార్సానగరం శత్రువశమగునను భయము లేదు. వార్సావద్ద విశ్చులానదిమీదనున్న వంతెన ఏవియున్ను బాంబులవల్ల పగులగొట్టబడలేదు. నగరంలోని రాకపోకల రహదారి సవ్యంగానే జరుగుచున్నది. అచటిరేడియో స్టేషనులు నిరాటంకంగా పనిచేయుచున్నవి.

## డెన్మార్కు - జర్మనీ సరిహద్దులవద్ద

### విమానయుద్ధం

కోపెన్హాగన్, సెప్టెంబరు 9:—

డెన్మార్కు - జర్మనీ సరిహద్దులకు రెండు మైళ్లదూరంలో టాండరువద్ద నేటియాదయమున విమానయుద్ధం జరిగెను. పొగమంచు అమితంగా ఉండుటవల్ల విమానములు బాగా కన్పించలేదు. చూచినవారు చెప్పినదేమనగా, పిల్టు దీవిని కోస్తాను కలుపునట్టి హిండెన్బర్గ్ అడ్డకట్ట సమీపంలో చాలా బాంబులు వేయబడెను.

### బెల్జియం మీదుగా మరలిపోయిన బ్రిటిషు విమానములం

లండను, సెప్టెంబరు 9:—

జర్మనీ దేశ మధ్యభాగముమీదకు వెళ్లి బ్రిటిష్ విమానములు కొన్ని కరపత్రములను క్రింద పడవేసి మరలిపోవుచు గతరాత్రి బెల్జియం మీదుగా వెళ్లెను. కాని క్రిందనుండి బెల్జియను ఫిరంగులు వానిపై కాల్చెను. పొరపాటున బెల్జియంమీదుగా పదరు బ్రిటిష్ విమానములు ఎగిరియుండుననియు, ఆవిషయమైపూర్తి వివరములను ఇంకను తెలిసికోవలసియున్నదనియు, కాని అట్టి పొరపాటు జరిగినందుకు బెల్జియంప్రభుత్వమువారిని బ్రిటిషువారు క్షమాపణ వేడుచున్నారనియు బ్రిటిషువారు బెల్జియం ప్రభుత్వంవారికి తెలియజేసిరి.

బ్రస్సెల్సు, సెప్టెంబరు 9:—

బెల్జియంమీదుగా ఎగిరివెళ్లిన రెండు బ్రిటిష్ విమానములమీదనుబెల్జియం ఫిరంగులనుకాల్చగా ఒకవిమానము క్రిందపడెను. దానిలోనున్న అయిదుగురును ఖైదీలుగా పట్టుకోబడిరి - అని జెనీకిహూరు అను బెల్జియంపత్రికలో ప్రకటింపబడెను.

## ఫ్రాన్సు - జర్మనీ సరిహద్దుల పోరాటం

### ఒక జర్మనుప్రాంతం ఫ్రెంచివారివశ మైనది

ప్యారిస్, సెప్టెంబరు 9:—

ఫ్రాన్సు-జర్మనీ సరిహద్దులవద్ద ఫ్రెంచిసేనలు జర్మనుసరిహద్దులలో ప్రవేశించి ముందుకు సాగుచున్నవి. ఆ రంగమంతటను జర్మనుసేనలు ఎదిరించి పోరాడుచున్నవి. ఫ్రెంచిసేనలు ఒకచోట దివ్యంగాపోరాడుటవల్ల, జర్మనీకిచెందిన ముఖ్యమగు కొంత పీఠభూమి ఫ్రెంచిసేనలు ఆక్రమించుకొనగల్గెను. జర్మను ఫిరంగులు ఫ్రెంచివారిపయి కాల్పబడెను.

ప్యారిసు, సెప్టెంబరు 9:—

ఫ్రెంచి ప్రభుత్వ మిట్లు ప్రకటించెను. మనమెట్టి పటాలములు గత రాత్రి ముందుకు సాగినవని ఫర్బాకుకు పడమరగా నున్న వారంటు అను ప్రదేశము చాలవరకు మనకు వశమైయున్నది. ఈ ప్రదేశమం దంతటను మందుగనులు మాటు పెట్టబడి యున్నవి. మెట్టమీద నడచే పటాలములకు తోడుగా వాని పైన్నెంట ఆకాశములో మన విమానములు కూడ నడచుచున్నవి.

## పశ్చిమరంగంలో విమానముల దాడి

లండను, సెప్టెంబరు 9:—

జర్మనీయొక్క వాయవ్య ప్రాంతంలోను, ఉత్తరభాగంలో సముద్ర కోస్తాప్రాంతంలోను కొన్నివిమానములు జర్మనుమీదకు దండెత్తివచ్చెను. జర్మనుఫిరంగులు ఆ విమానములమీద కాల్చెను. ఆ విమానములు వైరృతిదిశగా వెనుకకు మరలిపోలండుమీదుగా ఎగిరిపోయెను. ఆ విమానములు బాంబులేమియు వేయలేదు.

## జర్మను జలాంతర్గాముల యుద్ధనియమము

### జర్మను ప్రభుత్వము చేసిన ఉత్తరువులు

లండను, సెప్టెంబరు 10:—

సముద్ర యుద్ధ పద్ధతులకు సంబంధించిన నియమములను అతిక్రమింప రాదని కఠినమైన ఉత్తరువులు జర్మను జలాంతర్గాములకు జర్మను నౌకాదళాధికారులు జారీ చేసి యున్నారని జర్మనుప్రభుత్వముజర్మనురేడియో ప్రకటించెను. బ్రిటిషు ప్రచారణ శాఖామంత్రి ప్రకటించిన ప్రకారంగా జర్మనుజలాంతర్గాములు యుద్ధనీతిని అతిక్రమించుటలేదని ప్రకటించెను.

## 50 కోట్ల పౌనులు యుద్ధ ఖర్చుకు

### బ్రిటిషుఖజానాశాఖ మంజూరుచేసెను

లండన్, సెప్టెంబరు 9:—

బ్రిటిషు ఖజానాశాఖవారు యుద్ధఖర్చు నిమిత్తమై 50 కోట్ల పౌనులను మంజూరుచేసిరి. ఇంగ్లండు సాగించెడి ఏ యుద్ధము కొరకైనను ప్రజలకు చేయవలసిన యావత్తు సప్లయిలకొరకైనను యీమొత్తము వినియోగింపబడవలెను.

### టపావిమాన రాకపోకలు

ఇంగ్లండునుండి ఆస్ట్రేలియాదు వారానికి రెండుమార్లుటపావిమానములు నడచుచుండగలవు. ఇంగ్లండునుండి దక్షిణాఫ్రికా కు వారానికొకసారి టపావిమానం నడుచును. ఇంగ్లండునుండి తూర్పు ఆఫ్రికాకు అడవుపు చార్జీలేని విమానటపా కొంతకాలం నిలిపివేయబడును. విమానాలలో పోయెడి ప్రయాణికుల సంఖ్య గతమాసం తగ్గింపబడెను. కాని తిరిగి ఆ ఏర్పాటులో మార్పు చేయబడినది. కనుక ఈ సంగతిని ప్రయాణికులు గమనింపవలెను.

## "యుద్ధమా ? సమాధానమా ? ఏది కర్తవ్యం?"

—గోరింగ్

### యుద్ధశాంతికై బ్రిటిషుప్రధానిని జర్మను సర్వసేనాని అడుగుచున్నాడు

### ఫ్రాన్సు-జర్మనీ సరిహద్దులవద్ద కొంత పీఠభూమిని ఫ్రెంచినేనలు ఆక్రమించెను

### వార్సా ప్రవేశమునుగూర్చి పరస్పర విరుద్ధవార్తలు

వార్సాచుట్టుప్రక్కల 5 మైళ్లలో జర్మనుసేనలు పోరాడుచున్న వని పోలెండు వార్తలు ప్రకటించెను

* * * * *

### పోలిషు రంగము

పోలండునుండి వచ్చిన వార్తలను బట్టి, జర్మనులు ఇంకను వార్సా నగరమును ప్రవేశింపలేదు. ఆనగరపరిసరప్రాంతములకు వచ్చిరి. అచట ఉభయపక్షములవారికిని వీధులలో పోరాటము జరుగుచున్నది.

### పశ్చిమ రంగం

పశ్చిమ రంగమున పరాసుసేనలు ముందునకు సాగుచున్నవి. పరాసుసేనలు జర్మనులనుండి చాల ముఖ్యమగు కొంత పీఠభూమిని ఆక్రమించెను.

### విమానయుద్ధము

జర్మనీయొక్క ఉత్తరభాగమునకును వాయవ్యప్రాంతములోను మిత్రమండలివిమానములు దండెత్తివెళ్లెను. డెన్మార్కు - జర్మనీ సరిహద్దులవద్ద విమాన యుద్ధము జరిగెను.

### రష్యాసైనికసన్నాహములు

సోవియటురష్యా ప్రభుత్వము నేడుకూడ సైనికసమీకరణము నింకను సాగించుచున్నారు. ఇంజనీయర్లు, డాక్టర్లు, ఇతర స్పెషలిస్టులు మాస్కోనుండి సోవియటు - పోలిషు సరిహద్దువైపులకు పంపబడుచున్నారు.

### సంధిమాటలు

జర్మను సర్వసేనాని యగు గోరింగుగారు రేడియోద్వారా ప్రసంగించుచు, జర్మనీ శాంతికి సిద్ధముగనున్నదనియు, నాల్గువారములలో పోలండును పూర్తిగ స్వాధీనమొనర్చుకొనెదమనియు, సంధియో యుద్ధమో ఛేంబర్లేనుగారు నిర్ణయించవలసియున్నదనియు నుడివెను.

బర్లిను, సెప్టెంబరు 9:—

జర్మను సర్వసేనాని యగు ఫీల్డుమార్షల్ గోరింగుగా రుపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

జర్మనీదేశము ఇతరుల ఆక్రమదౌర్జన్యమునకు పాల్పడియున్నది. జర్మనీని జయించుట ఎవరికిని శక్యముకాదు. కొలదిదినములలోనే పోలండు జర్మనులవశము కాగలదు. పోలండులో శత్రుశేషములేకుండ పూర్తిగా తుడిచివేయుటకు 4 వారములు పట్టును.

ఫ్రాన్సు - జర్మనీ సరిహద్దులవద్ద జర్మనులు తమ సరిహద్దులను కాపాడుకొనుటకు తప్పక పోరాడెదరు. కాని జర్మనులపైకి ముందుగా ఎవరైనను దండెత్తి వచ్చిననే తప్ప ఎదిరించి పోరాడుటకు జర్మనీ పూనుకొనదు.

బ్రిటిష్ ప్రధాని యగు చేంబర్లేనుగారిని సంబోధించుచు గోరింగుగా రిట్లు చెప్పిరి.

"శాంతిసమాధానమునకు జర్మనీ సిద్ధముగానున్నది. అయ్యా, చేంబర్లేను గారూ! చావో, బ్రతుకో ఏది నిర్ణయిస్తారో మీరే నిర్ణయించాలి. కాని, పెనుకటి ఐరోపాసంగ్రామంలో జర్మనీని జయించి వర్సేల్సు సంధిపత్రము వ్రాసికొన్నట్లుగా మరల ఎన్నటికిని జరుగనీయరు."

## యుద్ధంమూడేండ్లు జరుగవచ్చును

### ఆలెక్క ప్రమాణంతో సరకులను నిల్వచేయవలెనని బ్రిటిషుమంత్రివర్గనిర్ణయం

లండను, సెప్టెంబరు 9:—

నేటిఉదయము బ్రిటిషు సమరమంత్రివర్గము సమావేశమై యుద్ధము మూడేండ్లవరకు జరుగనవే అంచనాతో యావత్తు యేర్పాటులను చేయవలెనని తీర్మానించెను. ప్రచురణ శాఖామంత్రి యాక్రిందిరీతిగా ప్రకటన గావించెను.

పైజెప్పిన కాలపరిమితి అంచనాప్రమాణమును బట్టి గవర్నమెంటు డిపార్టుమెంటులన్నియు యేర్పాటులను చేయవలెనని ఉత్తర్వులు జారీచేయబడెను. సకలవిధములయిన ఆయుధసామగ్రిని ఉత్పత్తి చేయుఫ్యాక్టరీలన్నియు ఎక్కువసరకునుఉత్పత్తి చేయునట్లుగా యేర్పాట్లు చేయబడుచున్నవి. నౌకాదళము నందును విమానదళము నందును యిటువంటి ఏర్పాట్లే చేయబడుచున్నవి. సామాన్యప్రజలకు కావలసిన వస్తుసామగ్రుల సప్లయిలసంగతియును, ఇంగ్లండునుండి యితర దేశాలకు ఎగుమతికావలసిన సరకుల రవాణా వ్యాపారంసంగతియును గమనింపబడును. కాబట్టి బ్రిటిషు సమర మంత్రివర్గం చేయునట్టి యీ ఏర్పాట్లు బ్రిటిషుప్రజలకును ఇంగ్లండుయొక్క మిత్రవర్గ రాజ్యాలకును అంగీకారయోగ్యములే యనునని బ్రిటిషుప్రభుత్వము తలంచుచున్నది.

### సంధికి బ్రిటను ఒడంబడునా ?

లండను, సెప్టెంబరు 10:—

న్యూయార్కు రేడియోలో వార్సానగరము వశమైనతోడనే హిట్లరు సంధిసమావేశమున కొడంబడునని తెలుపబడినది.

ఆయన కొద్దికాలము మాత్రమే యుద్ధము కోరుచున్నాడనియూ, అది తూర్పు ఐరోపాకు మాత్రమే సంబంధించినమాత్ర ముండవలెనని ఆయన కోరుచున్నాడనియూ పోలండులో చాలా భాగము వశపరచుకొనువరకు పశ్చిమరంగముపై సేనలపంపి యుద్ధము సేయుటనియు అప్పుడైననూ ఏదో ఒకతీరున యుద్ధమునుండి గౌరవముగ బైటపడుటకు సంధి సమావేశము కావలెననియునమ్ముచున్నారు.

జర్మను విదేశాంగ కార్యాలయపు పత్రికలలో 'డిప్లమేటిక్ కరస్పాండెన్సు' లో ఫ్రాంసుతో ప్రాత వైరమును జర్మనీ మరచిపోవున్నదని ప్రకటింపబడియున్నది.

### బ్రిటను అంగీకరించునా?

సంధి సమావేశమునకు బ్రిటిష్ ప్రజాభిప్రాయము పూర్తిగ వ్యతిరేకముగ నున్నదనియు హిట్లరిజం అంతం కనుగొనినదాకా బ్రిటిషువారు పోరు సాగింప సమకట్టిరనియు అనుకొనుచున్నారు.'

### చక్కెర బ్రిటిషుప్రభుత్వపు కంట్రోలులో నుండును

లండను, సెప్టెంబరు 9:—

10-9-39 తేదీ అర్ధరాత్రినుండియు ఇంగ్లండులో నిల్వయున్న చక్కెర అంతయును ఇకముందు దిగుమతి కాబోవు చక్కెర సరుకు అంతయును ఇంగ్లండులోని ఆహారశాఖామంత్రి కంట్రోలులో (అధీనములో) నుండును. ఇంగ్లండుకును యితర దేశాలకును చక్కెరవ్యాపారంలో ఏవిధమైన లావాదేవీలు జరిగినను సదరు 10-9-39 తేదీ అర్ధరాత్రినుండియు ఆహార శాఖామంత్రియొక్క లైసెన్సుతో జరుగవలెను. చక్కెరయొక్క చిల్లరధర పౌను 1 కి 8 పెన్నీలు మొదలు 4 పెన్నీలవరకు మాత్రమే ఉండవలెనని నిర్ణయింపబడెను.

### హంగేరి విదేశాంగమంత్రి బుడాపెస్టు చేరుట

బుడాపెస్టు, సెప్టెంబరు 9:—

నిన్నటిదినము జర్మనికి వెళ్లిన హంగేరి విదేశాంగ మంత్రి కౌంటు కాసాగారు నేడు బుడాపెస్టుకు తిరిగి వచ్చిరి.

## రవీంద్రనాథటాగూరుగారి సందేశము

### పోలండుయెడల భారతీయాదరణలు

వార్సా, సెప్టెంబరు 9:—

డా॥ రవీంద్రనాథ టాగూరుగారు పోలండుప్రభుత్వానికి పంపిన యీక్రింది సందేశము పోలెండు ప్రభుత్వానికి చేరినది.

పోలండుయెడల భారతీయులు ఆదరణాభిమానముల వహించుట యును, బ్రిటనుకు సాయముచేయుట యును భారతీయుల కర్తవ్యమై యున్నది.

## జవహరిలాలు నెహ్రూగారి సందేశము

### నాజీతత్వమును ఎదిరించి పోరాడవలెను

పండిత జవహరిలాలు నెహ్రూగారు పంపిన యీక్రిందిసందేశము పోలండు ప్రభుత్వానికి చేరినది.

ప్రజాస్వామ్య రాజ్యాలపక్షమునే భారతీయులు అభిమానము వహించియున్నారు. నాజీతత్వమును ఎదిరించి పోరాడుటకై భారతీయులు తమ శక్తి సామర్థ్యముల నన్నింటిని సమర్పింపవలెను. (రూటరు)

## కెనడా ప్రభుత్వ విధానము

### పార్లమెంటు సభ ఆమోదము

ఒటావ, సెప్టెంబరు 9:—

కెనడాప్రధాని మెకెంజి కింగుగారు నేటినవను కెనడా పార్లమెంటు సభలో మాట్లాడుచు యుద్ధ సందర్భమున ప్రభుత్వమువారు అనుసరింపదలచిన విధానమును వివరించి సభవారు ఆవిధానమును అంగీకరింపవలయునని కోరిరి. వెంటనే ప్రభుత్వమువారు పార్లామెంటరనియు, కెనడాకు జర్మనీకి యుద్ధము ప్రారంభమైనట్లు ఒకప్రకటన గావింపజడునని ప్రధాని సూచించెను. పార్లమెంటుసభవారు ఏకగ్రీవముగ ప్రభుత్వవిధానమును ఆమోదించిరి.

## బ్రిటిష్ రెడ్‌క్రాస్‌సొసైటీ

### విరాళములకై గ్లోసెస్టరుప్రభువు విజ్ఞప్తి

లండను, సెప్టెంబరు 9:—

సెంటు జాన్సు ఆంబులెన్సు (బ్రిటిష్ రెడ్‌క్రాస్‌సొసైటి అధ్యక్షులను గ్లోసెస్టరుప్రభువుగారు ఆ రెండు సంస్థలకు విరివిగ విరాళములను సంపవలయునని కోరుచు ఒక విజ్ఞప్తి ప్రకటించిరి. కడచిన ఐరోపా యుద్ధమున ప్రభుత్వమువారితో కలసి వైద్యశాలల నేర్పరచుటకును, యుద్ధమునందు పాల్గొనుచున్నవారికి విహారవినోదాది సౌకర్యములను కలుగజేయుటకును ఈ సంస్థలు 170 లక్షల పౌనులు వ్యయ మొనర్చిరని ఈ విజ్ఞప్తియందు సూచింపబడెను.

### సయాం ప్రభుత్వమునకు బ్రిటను అభయము

లండను, సెప్టెంబరు 9:—

సయాం ప్రభుత్వపు తాటస్థ్యమును జర్మని గౌరవించునంతకాలము బ్రిటను మాటు గౌరవించునని బ్రిటిష్ ప్రభుత్వమువారు సయాం ప్రభుత్వమువారి కొరకు సేళ్ళ పంపిరి.

## రషియా సైనిక సన్నాహములు

### కొన్ని దేశములకు ఎగుమతులు నిషేధింపబడుట

నిపుణులు రషియా పోలాండు సరిహద్దులకు పంపబడుట

మాస్కో, సెప్టెంబరు 9:—

రష్యాప్రభుత్వమువారు నిన్నటిదినము నేడు సంరక్షణపు ఏర్పాటులు చురుకుగ సాగించుచున్నారు. వెంటనే డ్యూటిలో చేరవలయునని మరికొన్ని రిజర్వుతరగతులకు ఉత్తరువు లిత్వబడినవి. డాక్టర్లు, ఇంజనీయరులు నిపుణులు మాస్కోనుండి రషియా పోలాండు సరిహద్దులకు పంపబడుచున్నారు. ఆహారపదార్థములసప్లయి విషయమై కంట్రోలు పద్ధతులు అమలునందుంచబడునను భయమువల్ల ప్రజలు ఆహారపదార్థములను స్టాకుచేయుచున్నారు.

ఎగుమతులు నిషేధింపబడుట

మాస్కో, సెప్టెంబరు 9:—

రషియా వ్యాపారమును నిరోధించునట్టి చర్యలు తీసుకొనుచున్న రాజ్యములను ఎగుమతులను నిషేధించుచు రషియాప్రభుత్వమువారు ఉత్తరువులు ప్రకటించిరి. అప్పగ పంపబడు సరకుల ఎగుమతులను నిషేధించుటకు విదేశవాణిజ్యశాఖామంత్రికి అధికార మివ్వబడినది.

## స్వీడను తాటస్థ్యము

స్టాకుహోం, సెప్టెంబరు 9:—

స్వీడను తాటస్థ్యమును జర్మని గౌరవించునంత కాలము బ్రిటను కూడ గౌరవించుచుందునని తెలుపుచు బ్రిటిష్ ప్రభుత్వమువారు స్వీడను ప్రభుత్వమువారి కొక సందేశ మంపిరి.

## ప్రత్తి ఎగుమతులు

అంతర్జాతీయ ఒడంబడిక కుదురుటకు వీలు లేదు

వాషింగటను, సెప్టెంబరు 9:—

ఐరోపాఖండమున యుద్ధము ప్రారంభమైనందున అమెరికా ప్రభుత్వమువారు సూచించిన విధమున ప్రత్తి ఎగుమతుల విషయమై అంతర్జాతీయ ఒడంబడిక కుదురుటకు వీలులేదని నేటిదినము జరిగిన అంతర్జాతీయ ప్రత్తిమహాసభలో ఒక తీర్మానము గావింపబడెను.

## మంటలు ఆర్పుటకై ప్రత్యేకదళము

వాలంటీరులకు శిక్ష గఱపబడుచుండుట

లండను, సెప్టెంబరు 9:—

లండనులో మంటలను చల్లార్చుటకై పని చేయ ప్రత్యేకముగ ఒకదళము నేర్పరుపవలయునని ప్రభుత్వమువారు తీర్మానించుకొని రెండు నెలలక్రిందటనే వాలంటీరులను చేర్చుకొనప్రారంభించిరి. ఈ దళమున 33 వేలమంది యుండవలయునని ప్రభుత్వమువారుద్దేశించియుండిరి. యుద్ధము ప్రారంభమగుసరికి 32 వేలమంది వాలంటీరులు చేరియుండిరి. వాలంటీరులలో స్త్రీలు పురుషులు కూడా యున్నారు. 15 దినములలో పూర్తిశిక్ష గఱపుటకై పురుషులకు 6 పాఠశాలలు స్త్రీలకు నాలుగు పాఠశాలలు స్థాపింపబడినవి.

## విండ్సరు దంపతుల లండను ప్రయాణము

లండను టైమ్సుపత్రిక వివర్మ

లండను, సెప్టెంబరు 9:—

విండ్సరు ప్రభుదంపతులు ఇంగ్లండునకు రానున్నారని ప్రకటింపబడినవార్తపై లండను టైమ్సు పత్రిక ఈ క్రింది సంపాదకీయ వ్యాసమును ప్రకటించినది:—

విండ్సరుప్రభుదంపతులు ఇంగ్లండునకు వచ్చుచున్నారను వార్త ఎవరికిని ఆశ్చర్యము కలుగజేయదు. ఈ విషయమై ఎట్టి తగాదా ఉదయించదనియే నమ్ముచున్నాము.

విండ్సరుప్రభువు ఇంగ్లండుకు తిరిగివచ్చువిషయమై ఏర్పడిన ఇబ్బందులు యుద్ధము ప్రారంభమైన సంపూర్ణముగ అంతరింపగలవని అందరు తలచుచుండిరి. యుద్ధము ప్రారంభమైన పిమ్మటకూడ విండ్సరుప్రభు విదేశమునకు వచ్చువిషయమై ఆటంకము లేర్పడుచుండుటచే అది దుస్సహమగు ప్రహసనమగును ఇంగ్లండునకు తిరిగి రావలయునని విండ్సరుప్రభువుగారు ఆతురపడుచున్నారు. ఈ ఆశ సఫలమగుటకు ప్రభుత్వమువారు కూడ అన్నివిధముల తోడ్పడెదరు.

లండనుకు ప్రయాణమగుట

పారిస్, సెప్టెంబరు 9:—

విండ్సరుప్రభు దంపతులు నేటిదినము కాలైస్ నుండి లండనుకు ప్రయాణమైరి.

## చైనా ప్రభుత్వపు బాంకీలు

### ప్రత్యేక పాలకవర్గ మేర్పరుపబడుట

కరెన్సిరిజర్వును బలపరచుటకై ఏర్పాటులు

చంగకింగు, సెప్టెంబరు 10:—

చైనాలో నాలుగుప్రభుత్వపుబాంకీలున్నవి. 1. చైనా సెంట్రలుబాంకి, 2. చైనాబాంకి, 3. కమ్యూనికేషన్సుబాంకి, 4. వ్యవసాయ బాంకులబాంకి - ఈ నాలుగుబాంకీల సమష్టిపరిపాలనకై మార్పులు చియాంగుకేషేక్ అగ్యక్షతను ప్రత్యేక పాలకవర్గ మేర్పరుపబడినది. అన్ని విధముల చైనాకరెన్సి రిజర్వులను బలపరచుటకై ఈ వర్గమువారు తగుచర్యతీసికొనెదరు. ప్రభుత్వవ్యయమును తగ్గించుట, విదేశమారకముల విషయమై తగు కట్టుదిట్టములను గావించుట, సేవింగ్సు డిపాజిటులు అధికమగుటకై తగుప్రోత్సాహ మొసగుట జరుగునని తెలియుచున్నది.

## హంగేరి విదేశాంగ మంత్రి

జర్మనీకి ప్రయాణ మగుట

బుడాపెస్టు, సెప్టెంబరు 8:—

హంగేరి విదేశాంగ మంత్రి కౌంటుకాసకీగారు గురువారమునాడు జర్మనిప్రభుత్వపు విమానముపై జర్మనికి ప్రయాణమైరి. వీరు బర్లినుకు పోవుచున్నారని తలవబడుచున్నది. కాని సార్జంటుబర్గు లేక వియన్నానగరములకు పోయినపోవచ్చునని తోచుచున్నది.

## ఆయుధసామగ్రి సప్లయిల నిషేధము

తొలగించుటకై

కాంగ్రెసు అవసరసమావేశం జరుగును

రూజ్‌వాల్టుగారి ప్రకటన

వాషింగటను, సెప్టెంబరు 8:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అగ్యక్షుడు రూజ్‌వాల్టుగారు ఈక్రింది ప్రకటన గావించిరి:- అక్టోబరు 3 వ తేదీలోపుగ కాంగ్రెసుసభ అవసర సమావేశము జరుపబడును. అమెరికా తటస్థ విధాన శాసనము ననుసరించి యుద్ధమునందు పాల్గొను రాజ్యములకు అమెరికానుండి ఆయుధ సామగ్రులను ఎగుమతిచేయకూడదు. ఈ నిషేధమును తొలగింపవలయునని నేను కాంగ్రెసు సభవారిని కోరెదను. విషమపరిస్థితు లేర్పడినవని ప్రభుత్వమువారొక ప్రకటన గావించియున్నారు. ఈ ప్రకటన ననుసరించి సైనిక నావిక వైమానికశాఖల బలము కొద్దిగ అధికముచేయబడును.

## కెనడా ప్రధాని అభిప్రాయము

ఒట్టావా, సెప్టెంబరు 8:—

కెనడా ప్రధానమంత్రి మాకంజీగారిట్లు చెప్పిరి:—

ఇంతవరకును మాకుచేరిన వార్తలనుబట్టి చూడగా, ఈ యుద్ధంలో బ్రిటిష్‌వారికి సమర్థంగా తోడ్పడవలెనంటే, మన కెనడాదేశంలోని వైమానికదళమును, నౌకాదళమును వెంటనే వృద్ధిచేయవలెను. అందుకు తగినవారిని సమృద్ధిగా తర్ఫీదుకు చేయవలెను. కనుక యిందుకు కావలసిన ఏర్పాటులను వెంటనే చేయవలెను.

## నిషిద్ధ సామగ్రి రవాణా నిషేధం

బ్రిటిష్‌వారి ఏర్పాట్లు

లండను, సెప్టెంబరు 9:—

బ్రిటిష్ ప్రభుత్వ ప్రచురణ శాఖాధికారులు యిట్లు ప్రకటించిరి. నిషిద్ధసామగ్రి రవాణా నిషేధమును పరిగా అమలుపరచుటకై కంట్రోలరులను జిబ్రాల్టరువద్దను వేమువుకు వద్దను, నార్తు పోర్టాండులోని డాన్సువద్దను, జిబ్రాల్టరు వద్దను హైఫావద్దను ఏర్పాటుచేరి.

నిషిద్ధవస్తు సామగ్రి లేవియును శత్రువులకు చేరకుండా చేయబడును. కాని అంతశ్శుద్ధిగా తాటస్థ్యము వహించిన దేశాలతో వర్తకమును సాగుటకు సౌకర్యములను కల్పించుటకు బ్రిటిషువారు శక్తివంచన లేకుండా ప్రయత్నించెదరు.

(రూటరు)

## జర్మనుపట్ల ద్వేషభావములేదు

రోటరిక్లబ్బు అధ్యక్షుని ప్రకటన

లండను, సెప్టెంబరు 8:—

నేటిదినము వాల్‌ఫర్డు రోటరిక్లబ్బునందు అధ్యక్షుడు జర్మని రోటరిక్లబ్బు సభ్యులకు స్వాగతిని ప్రతిపాదించుచు ఇట్లు చెప్పిరి:—నిరంకుశమును ప్రతిఘటించుటకై బ్రిటిషువారు పూనుకొనినంతమాత్రమున బ్రిటిషువారు జర్మని ప్రజలను ద్వేషించుచున్నారని చెప్పుట ఉచితము కాదు. జర్మని రోటరిక్లబ్బునకు చేరినవారిలో పెక్కుమంది నాకేల నిరంకుశ చర్యలను ఆమోదించుటలేదని నాకు తెలియును."

## శివనాథబెనర్జీగారు

జెయిలుకి పంపబడుట

బాండు మరతుల నుల్లంఘించి నందుకు

కలకత్తా, సెప్టెంబరు 9:—

శివనాథబెనర్జీగారు యం. యల్. ఎ., (కార్మిక) 107 వ సెక్షను ప్రకారము జూను 5 వ తేదీన ఏడాది వరకు శాంతి రక్షణకై పూచీ కత్తు కోరబడిన వారు నేడు జెయిలుకి పంపబడిరి. వీరు బాండు మరతుల నుల్లంఘించి నందుకు, మిగిలిన కాలము జెయిలులో నుండ కోరబడిరి.

బెనర్జీగారి రోసంగిన క్రొత్త పూచీ కత్తు యోగ్యతలను మేజిస్ట్రేటుగారు సెప్టెంబరు 18 వ తేదీన విచారింతురు.

బెనర్జీగారు సంకలేలు జనము మిల్లులందు కొట్లాటల సందర్భము హఠారా మేజిస్ట్రేటుగారిచే పూచీ కత్తు కోరబడిరి. (అ. ప్రె.)

## కార్మికపక్షపు నిర్ణయము

ప్రభుత్వశాఖలతో సంప్రదించుటకై ప్రతినిధులు నియమింపబడుట

లండను, సెప్టెంబరు 8:—

యుద్ధము సాగించువిషయమున బ్రిటను కార్మికపక్షమువారు ప్రభుత్వమునకు అన్నివిధముల తోడ్పడవలయుననియు, కాని పక్షపు ప్రత్యేక వ్యక్తిత్వమును వదలుకొనకూడదని కార్మికపక్షమువారు తీర్మానించుకొనిరి. ప్రభుత్వ శాఖాధికారులతో సంప్రదింపులు జరుపుటకును, ప్రభుత్వచర్యలవిషయమై ఎప్పటికప్పుడు పూర్తి వివరములను పక్షపుసభ్యులకు తెలుపుటకును నలుగురు ప్రతినిధులను కార్మికపక్షమువారు ఎన్నుకొనియున్నారు. నావిక, వైమానిక ఆయుధ ప్రచురణశాఖలతో ఈ నలుగురు సంబంధముల నేర్పరచుకొనెదరు.

లండను వైద్యశాలలు

ఖాళీ చేయబడుట

లండను, సెప్టెంబరు 8:—

సెప్టెంబరు 8 వ తేది లోపుగ లండను నగరమునందలి వైద్యశాలల నన్నిటిని ఖాళీ చేయవలయునని ఆరోగ్యశాఖవారు ఉత్తరువుల నొసగియుండిరి. ఆ వుత్తరువుల ననుసరించి పెద్దజాడ్యములకు చికిత్స పొందుచున్నవారు తప్ప మిగతా రోగులందరు లండను వైద్యశాలలనుండి ఇతర ప్రదేశములందుండు వైద్యశాలలకు మార్చబడిరి. ప్రస్తుతము లండను వైద్యశాలలలోనున్న రోగుల సంఖ్య అత్యల్పమైనదిగ నున్నది.

ఇరాకు ప్రజల సానుభూతి

లండను, సెప్టెంబరు 8:—

బాగ్దాదునుండివచ్చిన వార్తలనుబట్టి ఇరాకు ప్రజలు బ్రిటను పట్ల సానుభూతిగలవారై యున్నట్లు స్పష్టమగుచున్నది.

బర్మా గవర్నరు

రాజుగారిని సందర్శించుట

లండను, సెప్టెంబరు 8:—

బర్మా గవర్నరు సర్ ఆర్చిబాల్డు క్రాక్రేను గారు నేడు రాజుగారిని సందర్శించి మాట్లాడిరి.

## ఆరోగ్యవిద్య

ప్రచార ఆవశ్యకత

మదరాసు, సెప్టెంబరు 8:—

1938 వ సంవత్సరము జరుపబడిన జాతీయ ఆరోగ్య శిక్షవారముల 16 వ వార్షికోత్సవముల గూర్చి యీ క్రిందివి వరములను పబ్లికు హెల్తు డైరెక్టరు ప్రకటించుచున్నాడు.

1838 వ సం. రూ 76269-14-6 వసూలు చేయబడి ఆరోగ్యవారమున ఉత్సవములకుగాను వెచ్చించబడెను. వెనుకటి వత్సరమునకూ 79529-7-6 మొత్తము వసూలై వ్యయపరుపబడెను. ఇంత పెద్దమొత్తమును వ్యయపరచి ఆరోగ్య విద్యా ప్రచారము చేయుటవలన ఎంతవరకు ఉపయోగమున్నదను విషయ మరయుట కష్టము. కాని కొన్ని స్థలములందు యీ ఉత్సవముల మూలమున జనులు మేలుబడినందుకు సంతృప్తి పడవచ్చును. ఆరోగ్యవిషయములగూర్చి ప్రచారము అవసరమని భావించి పబ్లికు హెల్తు శాఖవారు ఆ కార్యమును జరుపుచూ వచ్చిరి. ఆరోగ్య విషయములను ప్రజలు తెలిసియుండునట్లు చేయుట అవసరమయ్యెను. ప్రారంభ సంవత్సరములలో యీ ఆరోగ్య వారములపట్ల నుండిన ఉత్సాహము యిప్పుడు ప్రజలలో లేకున్నను అట్టి ప్రచారము సాగించుట మంచిదేయని ఆరోగ్య శాఖవారు యెంచుచున్నారు.

## ఒరిస్సా హిందూ దేవాలయముల చట్టం

వైస్రాయి అనుమతించుట

కటకం, సెప్టెంబరు 8:—

నిరుడు అసెంబ్లీలో ఆమోదింపబడిన ఒరిస్సా హిందూ దేవాలయ ధర్మాదాయముల చట్టమునకు నేడు గవర్నరు జనరలుగారు అనుమతి నొసంగిరి.

ఒరిస్సాలోనున్న హిందూ దేవాలయ ధర్మాదాయములన్నియు ప్రభుత్వమువారి పరిపాలన యందుంచుటకు యీచట్టము ఉద్దేశింపబడినది.

(అ. ప్రె.)

## యుద్ధకార్యాలకు పిలువబడినవారు

ప్రభుత్వంవారి అభయం

సింలా, సెప్టెంబరు 9:—

"ఆక్సిలియరీదళాలవారిని ఇండియా బయటికి తీసుకుపోరు. రిజర్వులవారిని యుద్ధావసరం తీరగానే వారు పూర్వంచేస్తుండిన పనులకు పంపివేస్తారు. నిండుపనిఉన్నవారు కొందరే. వారైనా జట్లుజట్లుగా పనిచేస్తారుగనుక ఏ ఒక్కరూ, రోజురోజంతా పనిచెయ్యవలసిఉండదు. నిండు పనిలేనివారిని అవసరం తీరగానే పనిలోనుండి విముక్తులను చేస్తారు. కాబట్టి యుద్ధకార్యాలకు పిలిచినవారిని స్వస్థలాలకుఅతిదూరమైనస్థలాలలో నిండుపనికి నియమిస్తారని కొందరికి కలుగుతున్న భయం నిరాధారం" అని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. (అ. ప్రె.)

## సర్వపక్ష సమావేశము

### యుద్ధ సహాయ నిశ్చయార్థము

మహమ్మద్ యాకూబుగారి సూచన

సిమ్లా, సెప్టెంబరు 9:—

యుద్ధములో ఇంగ్లండుకు సహాయము చేసే తీర్మానము చేసుకునేటందుకు అన్ని రాజకీయ పక్షాలూ త్వరలో సమావేశము కావాలని సర్ మహమ్మద్ యాకూబుగారు ఒక ప్రకటన చేస్తున్నారు. వివిధ పక్షాలూ ఏకమవటానికి అపూర్వమైన అవకాశము కలిగిందని వీరి అభిప్రాయము. నాగరికతకు వినాశకరమై ఏ పాపమెరుగని స్త్రీల, పురుషుల, పాపల నాశానికి కారణ మవుతున్న ప్రస్తుత స్థితిలో అందరూ ఏకగ్రీవముగా ఇంగ్లండుపక్షాన నిలువాలని వీరాదేశిస్తున్నారు. (అ. ప్రె)

## క్రొత్త విధమైన తంతి వర్తమానం

తంతి తపాలా శాఖవారి క్రొత్త సదుపాయం

సిమ్లా, సెప్టెంబరు 9:—

ఒకడి విలాసం ఫలానా అని నికరంగా తెలియనపుడు అతడి విలాసం తెలిసిన మరి ఒకనికి ఆ తంతి పంపటానికి తంతితపాలా శాఖవారు క్రొత్తగా ఏర్పాటు చేశారు. ఎన్నిమాట్లు విలాసాలు వ్రాసి, ఎంతమందికి డైరెక్టు చేస్తే అన్నిమాట్లూ అన్ని చోట్లకూ వెళ్లుచుంది చివరకు ఎవరి మూలంగానో, అసలు అతని విలాసానికి చేరవచ్చు. విలాసం తెలియదని ఎవడైనా చెప్పినదాకా ఆ తంతివర్తమానం తిరుగుచూనే ఉంటుంది. (అ. ప్రె.)

## శత్రువులకు రహస్య ప్రకటన

ఇండియా ప్రభుత్వంవారి ఉత్తర్వు

సిమ్లా, సెప్టెంబరు 9:—

రహస్యమైన సమాచారం వెల్లడి చేసేటటువంటి గాని, శత్రువుకు సహాయంగాని ప్రోత్సాహంగాని కలిగించే టటువంటిగాని పత్రము, ఫోటో పటము బ్రిటిషిండియా నుండి భూమిమీదగాని సముద్రంమీదగాని బయటికి తీసుకుని పోగూడదని ఇండియా ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు. (అ. ప్రె.)

## పంజాబుకిసానుఖైదీలు

కొందరు విడుదలచేయబడుదురు

సిమ్లా, సెప్టెంబరు 9:—

ప్రభుత్వప్రకటన యిట్లు గలదు:—సిమ్లాలో ఆగస్టు 28-వ తేదీన ప్రధానపద్దకు వచ్చిన రాయబారమువర్గమువారి రోసంగినహామీ ననుసరించి, పంజాబుప్రభుత్వంవారు, వీలయినంత త్వరలో కిసాను ఆందోళన ఖైదీలనందరిని విడుదలచేయుటకు నిశ్చయించిరి. కొందరు నాయకులను యిరువురును ప్రాత్సహించినందుకు శిక్షింపబడిన వారినిమాత్రము యింకను ఖైదునందుంచి, వారి విషయం వేరువేరుగా విచారించి, క్రమేణ విడుదల చేయుదురు. (అ. ప్రె.)

## ముడిపదార్థాల ధర

పూర్వపు పరిమితివరకు వెరుగకుండా ఆడ్డుపడకూడదు

ఇండియాప్రభుత్వ వాణిజ్యాంగసభ్యునికి రంగాగారి విజ్ఞప్తి

క్రొత్తఢిల్లీ, సెప్టెంబరు 9 —

అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షులైన రంగాగారు ఇండియాప్రభుత్వంవారివాణిజ్యాంగ సభ్యులైన సర్ ఎ. రామస్వామి మొదల్యారు గారికి ఈ క్రింది విధంగా విజ్ఞప్తిపూర్వకమైన వర్తమానం పంపారు:—

"ముడిపదార్థాల ధరలు ఆర్థికమాంద్యంవల్ల తగ్గిపోయినయి. ఇప్పుడు యుద్ధపరిస్థితులవల్ల హెచ్చుపడుచున్నయి. సహజపరిమితివరకు హెచ్చనియ్యాలి గాని ఇండియాప్రభుత్వంవారు అడ్డుపడకూడదు. (అ. ప్రె.)

## యుద్ధఫలితం

పండిత జవహరలాలు ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 9:—

జవహరలాలుగారు యీవాళ రాత్రి కలకత్తానుంచి వార్ధాకు బయలుదేరారు.

"ఈ దారుణ యుద్ధం యొక్క ఫలితంగా ప్రపంచంలో సామ్రాజ్యకాంక్షా ఫాసిస్టు పద్ధతి పూర్తిగా అంతరించుగాక, ప్రజల కందరికీ స్వాతంత్ర్యం లభించుగాక, ప్రపంచంలోనూ తన శకం ప్రారంభమగు గాక. నేను చీనానుంచి మళ్లీ యిండియాకు వచ్చాను గనక సంయుక్త రాష్ట్రాలలో నాతో కలిసి పనిచేస్తున్నవారి కందరికీ అభినందనాలను తెలుపుతున్నాను. ఇటుపైని రానున్న కష్టాలను ఎదుర్కొనడంలో నేను మీతో కలిసి పనిచేస్తాను. మనం మనమనశ్శాంతిని ధైర్య స్థయిర్యాలను వదలగూడదు. మన దేశాలకి ఎటువంటి ఆపద వచ్చినా మనం అంతా కలిసే పనిచెయ్యాలి" అని జవహరలాలుగారు ప్రకటించారు. (యు. ప్రె.)

## పోలెండుమైత్రి

కలకత్తాలో ఇండియా పోలండు సంఘం యేర్పడుట

మహాకవి రవీంద్రనాథఠాగోరుగా రాశీర్వదించుట

కలకత్తా, సెప్టెంబరు 9:—

డాక్టరు రవీంద్రనాథ ఠాగోరుగారి ఆశీర్వాదంతో కలకత్తాలో ఇండో పోలీషు సంఘమును యేర్పరిచారు. ఈ సంఘానికి అగ్యక్షుడుగా వుండడానికి రవీంద్రనాథుగారంగీకరించారు. ప్రొఫెసరు శాంతి కుమారఛటర్జీ, డాక్టరు అమియాచక్రవర్తి, డాక్టరు నిహారురాయలు అనులు హోమ్‌గార్డు కార్యదర్శులు. రవీంద్రనాథుగారు యీవాళ మంగళపోకొండలకు వెళుతూ వక సందేశాని పంపారు.

పోలండువారికి మహాకవి సందేశం

"భారతదేశీయులకున్నూ, పాశ్చాత్య దేశాల ప్రజలకున్నూ స్నేహభావం చాలా అధికం కావాలి. ప్రపంచంలో నాగరక దేశాల వారందరూ ప్రస్తుతం ముఖ్యంగా యేకీభవించి సాముదాయిక దౌర్జన్యంవల్లం నష్టపడకుండా విశ్వమానవవిజ్ఞానమును కాపాడవలెను. మనవలెనే పోలెండుదేశంవారు కూడా ఆర్యసంతతికి చెరినవారే. బారిప్పుడు మనకు మళ్లీ పరమాప్తులయినందుకు మన మందరము సంతసించవలసిందే. ఇపుడు కలకత్తాలో యేర్పడ్డ ఇండో పోలిషుసంఘంవారు ఇండియా పోలండు దేశాలకు సాహచర్యం చాలా అధికమయ్యేలాగు చిత్రకళలలోను, సారస్వతంలోను యెక్కువ సంబంధమును కలిగించవలసివున్నది. వారూ మనమూ ఆర్యులమే అనే విషయమునూ రెండుదేశాల వారూ బాగాగ్రహింపవలిగేలాగు చెయ్యాలి. కలకత్తాలో విద్యార్థులు సాల్వినుపోలిషు సాహస్వతాన్ని అభ్యసించడానికి పోలిషు దేశీయులు యేర్పాటుచేసి మనపట్ల సోదరభావమును వెల్లడించినందుకు పోలండుపట్ల భారతీయులు మనకు పూర్వకమైన సానుభూతిని గౌరవమును ప్రకటించాలి. ఈ విపత్సమయంలో మన రెండుదేశాలకు యేర్పడ్డ పరస్పర విశ్వాసమూ సహకారమూ యీ దారుణవిపత్తు తొలగినతరువాత నాగరకతకు శాశ్వతమైన లాభమును కలిగించగలవు. "అని రవీంద్రవాగుగారు ప్రకటించారు. ఈ సంఘపు వారు యీ సందేశమును తమ సానుభూతిని పోలండువారికి తంతివార్తద్వారా తెలియజేశారు.

(యు. ప్రె.)

## జపాను వర్తక రాయబారులు

ఈ నెలాఖరున ఇండియావత్తురు

సిమ్లా, సెప్టెంబరు 9:—

జపానుఅధికారేతర సలహాదారులు ఇండియా-జపాను వర్తక రాయబారములు కొనసాగించుటకు యీనెలాఖరున ఇండియాకువత్తురని జపాను కౌన్సలు జనరలు తెలిపెను. రాయబారములు ఢిల్లీలో అక్టోబరు మొదలునగాని ప్రారంభం కావు.

డవుగారు యిపుడు వస్లయిసు డైరెక్టరుజనరలయినందున ఆతనిస్థానే యీరాయబారములందు ఇండియా ప్రభుత్వంతరపున సర్ ఆలన్ లాయిడు గారు పనిచేయుదురు. జపానును ప్రత్యేక మిత్రభావముతో చూడవలెననుమరను నిర్దుచేయుచు జపానుకి నోటీసు యివ్వవలెనని భారతీయ అధికారేతరులు గావించినసూచనను ప్రభుత్వంవారు శ్రద్ధగ యోచించుచున్నారు.

(అ. ప్రె.)

## జయపూరులో 5 గురు జర్మనులు

నిశ్శేషయుల రిజిస్ట్రేషను

జయపూరు, సెప్టెంబరు 9:—

జయపూరుప్రభుత్వంవారు సంస్థానంలోనున్న విదేశీయు లందరిని రిజిస్ట్రేషను చేసుకొమ్మనిరి. ఇప్పటికి 8 మంది విదేశీయులు మాత్రము రిజిస్టరు చేయబడిరి. అందు ఐదుగురు జర్మనులు, ఇద్దరు ఫ్రెంచివారు, ఒక స్విజరులండువారు. జర్మనులు నిర్బంధమునందుంచబడిరి. (అ. ప్రె.)


## వ్యాయామక్రీడలు

మైసూరుమహారాజాగిన్నె హాకీఫైనలు

బెంగుళూరు భారతీయులు గెలుచుట

మైసూరు, సెప్టెంబరు 9:—

మైసూరు మహారాజాగిన్నె హాకీపందెముల కడపటి ఆటలో బెంగుళూరు భారతీయుల జట్టు సామర్సు జట్టును 4-0 గోలులతో ఓడించిరి. (అ. ప్రె.)

* * * *

మహారాజాకాలేజి క్రికెటుజట్టు

మదరాసు, సెప్టెంబరు 10:—

మైసూరు మహారాజాకాలేజి క్రికెటుజట్టు యీ నెల ఆఖరులో మదరాసుకువచ్చి స్థానిక జట్లతో కొన్నిపోటీలను ఆడెదరు.

## స్థానికవార్తలు

తంతి ప్రకటనలు

తిరిగితెలిపేవరకు ఇరాకులో డాకేస్సలామ్ మీదుగా బెల్జియన్ కాంగోకు తంతిమార్గము మూయబడునని ప్రజలకు యిందుమూలమున దెలుపబడుచున్నది.

పోర్చుగలుకు తంతివార్తలు పంపేవారి స్వంతబాధ్యతపై అంగీకరింపబడును. మసాటోకు పైగ్రేటు తంతివార్తలు చేరుట ఆలస్యమగును. ఒకవేళ వాటిని బెహరిన్ నుండి తపాలాద్వారా పంపవలసి యుండును.

ఉపాపరిణయం

మదరాసు, సెప్టెంబరు 10:—

మాడరను సినీటోను (చీరాల,) కంపెనీ కార్యాలయమునందు (శ్రీపురం, రాయపేట) నిన్న సాయంకాలం చిన్న అల్పాహారములవిందు జరిగెను. ఉపవాకీ పూటింగు పూర్తియై,అందు పాల్గొన్నజట్టు విడిపోవు సందర్భమున నటకు లంతా డైరెక్టరు జి. వి. రావుగారి నభినందించుటకు గావించిన విందు అది. ఆ సందర్భమున తమ ఉపన్యాసములో "ఉష" పత్రముదినములలో చెలువడుతుం దని డైరెక్టరుగారు ప్రకటించారు.

ఉద్యోగ నియామకాలు

మీర్జా మహమ్మద్ బేగుగారు విశాఖపట్నం జనరలు డ్యూటీకినియమింపబడినందున వారిస్థానే ఇదివరకు గుంటూరులో డిప్యూటీ కలెక్టరుగ స్పెషల్ డ్యూటీసైనున్న ఎస్. విరూపాక్షచెట్టిగారిని గుంటూరు స్పెషల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగ నియమించిరి.

వి. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. ఎస్. గారు పబ్లికు డిపార్టుమెంటు అడిషనలు అండర్ సెక్రటరీగ నియమింపబడినందున వారిస్థానే జె. వి. సుబ్రహ్మణ్యం పంతులుగారు నంద్యాలకి డివిజను చిత్తూరు జనరలు డ్యూటీకి వేసిరి.

కెప్టెన్ డి. కనకసశేషన్ గారు స్టాన్‌లీ మెడికలు సర్జరీ ప్రిన్సిపాలుగను,గవర్నమెంటు రాయపురం హాస్పిటలు ఫస్టుసర్జనుగ నియమింపబడిరి.

పి. కృష్ణస్వామి సూపరింటెండెంటు రాయపురం హాస్పిటలు ఫస్టుడిస్ట్రిక్టు సర్జనుగ నియమింపబడిరి.

పి. సంకటగిరిగారిని రాజాస్థానం రామస్వామి మొదలియారు లైయింగిన్ హాస్పిటలు సూపరింటెండెంటుగా నియమించిరి.

వర్షయోగము

ప్రమాది నిజశ్రావణ బ 12 భానువారము 10-9-39 తేది నుండి 14-9-39 తేది వరకు మేఘములు జలప్రదమయి అంతటనూ వానలు కురియును.

అనుభవజ్యోష్యుడు,
వీరయ్య,
తిమ్మనచెర్ల.

ఈశ్వర్సు
రక్తపురుషలేహ్యము
బలము, రక్తము, వీర్యవృద్ధికి.
అన్నిచోట్ల దొరకును. వీపారు 1—0—0.
ఈశ్వర ఫార్మసీ, P. B. 127, మద్రాసు.

L. G. యల్. జి.
శ్రేష్టమైన యింగువ

ఈ యింగువ శ్రేష్టమైనది; రుచికరమైనది; బాలింతలకు ప్రాణ రక్షణమైనది. దేశమందంతటను ప్రసిద్ధికెక్కి లక్షలకొలది జనులచే వాడబడుచున్నది. విరివిగ అమ్మబడుచున్నది. ఎప్పుడు ఎల్. జి. యింగువనే కొనుము.

లాల్‌జి గోధు అండు కో,
8 సెసమాళ్ మొదలిస్ట్రీ,
MADRAS. సౌకార్ పేట, మదరాసు.

# కాంగ్రెస్‌వర్కింగుకమిటీ సమావేశము

## రాజప్రతినిధితో మాట్లాడిన విషయములను మహాత్ముడు, ఆనీ వివరించిరి.

### ఆరుగంటల చర్చ

సోమవారము సాయంత్రముగాని నిర్ణయము గావింపబడదు

వార్ధాగంజి, సెప్టెంబరు 9:—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు నేటి మధ్యాహ్నము 6 గంటలనేపు అనగా 1-45 నుండి 7-45 వరకు సభ జరిపిరి. ఈ 6 గంటలనేపు మహాత్ముడు సభలో నుండెను. బాబు సుభాష్‌చంద్రబోసు, ఎమ్. ఎస్. ఆనీ, ఆచార్యనరేంద్రదేవు, జయప్రకాశనారాయణ్ గారలుగూడ ఆహ్వానముపై సభకు వచ్చిరి. సిమ్లాలో గాంధిమహాత్ముడును, ఆనీగారును రాజప్రతినిధితో మాటలాడినవిషయముల నన్నిటిని మహాత్ముడును, ఆనీగారును సభవారియెదుట విన్నవించిరని సభాంతమున ప్రకటింపబడెను. తరువాత చర్చజరిగెను. రేపు ఉదయము 8-30 గంటలకు తిరిగి సభ సమావేశమనినూడ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించెను. రేపు మహాత్ముని మౌనదిన మగుటచే ఆయన సభకు రాడు. పండిత జవహర్లాల్ నెహ్రూగారు రేపుసాయంత్రము యిచ్చటికి వచ్చునని నిశ్చితముగా తెలిసినది. సోమవారము సాయంత్రము కమిటీ నిర్ణయము గావింపవచ్చును.

### సభకు మహాత్మునిరాక

నిన్న గావించుకొనబడిన నిర్ణయము ప్రకారము గాంధిమహాత్ముడు నేట్ జమ్మనలాల్ బజాజుగారి బంగళాకు తన కార్యదర్శియగు శ్రీ మహాదేవదేశాయిగారితో 1-30 గంటలు దాటిన తరువాత వచ్చెను. 15 నిమిషములలో వర్కింగ్ కమిటీ సభ్యులందరును సమావేశమైరి. సభ 1-45 గంటలకు డా॥ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతను ప్రారంభ మయ్యెను. సభకు రాని వాడు ఒక్క నేటు జమ్మలాలు బజాజుగారు మాత్రమే. సకాలములో నిచ్చట నుండుటకు నాగపూరు నుండి మోటారు వచ్చిన డా॥ రాంజేంద్రప్రసాదుగారు కొన్ని గంటల సేపు విశ్రమించి తరువాత సభాధ్యక్షత వహించెను.

(అ. ప్రె.)

### సుబాషు బోసు మున్నగువారి ప్రశ్నలు

వార్ధాగంజి, సెప్టెంబరు 9:—

నేడు సభలో జరిగిన చర్చలు కేవలము ఉపక్రమణికలుగా మాత్రమే యున్నవని అందరు చెప్పుచున్నారు. రాజప్రతినిధితో దాము మాట్లాడిన విషయములను గాంధిగారును, ఆనీగారును సభవారి యెదుట వివరించుటలో చాల కాలము జరిగెను. సుబాషు చంద్రబోసు మున్నగువారు మహాత్ముని, ఆనీగారిని అనేక ప్రశ్నలు వేసిరనియు, తవారుత సామాన్య చర్చ జరిగెననియు తెలియుచున్నది. రాత్రి మహాత్ముడు వార్ధాలో నిలిచి పోవలసి వచ్చునని తెలింపబడెను. ఆయన రాత్రి భోజనము శివగాము నుండి వార్ధా తీసికొని రాబడెను గూడెను. చర్చలు రాత్రి చాల ప్రొద్దుపోవుటకు జరుగ నుండుట చేతను, తిరిగి సభ ఉదయము ప్రారంభ మగుట చేతను మహాత్ముడు వార్ధాలోనే యుండిపోవచ్చునని సూచింపబడెను. కాని చర్చలు త్వరగా నే పూర్తి యగుటచేత మహాత్ముడు ప్రొద్దుపోకముందే శివగాము చేరగలిగెను. అదిగాక నెహ్రూగారు రేపు సాయంత్రము వచ్చుచుండుటచే ఆయనవచ్చువరకు ముఖ్యవిషయములనుగూర్చి నర్చ ఆపుచేయవలె నని సభ్యులు తలచినట్లున్నది కావున రేపు మహాత్ముని సలహా అవసర మగునట్లు కన్పట్టదు. (అ. ప్రె.)

### సుబాషుబోసుగారి అభిప్రాయప్రకటన

వార్ధా, సెప్టెంబరు 9:—

నేటివర్కింగుకమిటీసభలో బహుసంగ్రామమునకు సంబంధించిన వివిధసమస్యలను మహాత్ముడు వివరించె ననియు రేపటివరకు సభవారు యిరువిషయమై చర్చలుజరుపుదురనియు యునైటెడ్ ప్రెస్ వారికి తెలియుచున్నది. ఇంగువిషయమై సుబాషుచంద్రబోసు అభిప్రాయముగా తన గ్రూపుకు సమ్మతమగు నైధిని బోసుగారు వివరించి రనియు, పత్రికలలోను, ఉపన్యాసములలోను ప్రకటించుచుండిన అభిప్రాయములనే బోసుగారు యిపుడుగూడ తెలిపిరనియు తెలియుచున్నది: ఆచార్యనరేంద్రదేవు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారలు తమ అభిప్రాయములను తెలుపలేదనియు పండిత నెహ్రూగారు రేపు వచ్చువరకు వారు వేచియుందు రనియు తెలియుచు ఇది కాంగ్రెస్ పోపలిస్టుపార్టీ పక్షమున సభకు పంపబడిన మెహరాత్ అద్యుత పబ్లిషర్స్ గారలు నరేంద్రదేవు, జయప్రకాశ్ గారలతో సంప్రదించుచున్నారు.

### నాయకులతో మహాత్ముని సంప్రదింపు

రాత్రి శివగాము బయలుదేరి వర్ధాకు పూర్వము మహాత్ముడు అద్యుత పబ్లిషర్స్ గారితో 15 నిమిషములపాటు సంభాషించెను. గాంధిగారి మౌనవ్రతము రేపు 12 గంటలకు ప్రారంభమగును. సోమవారముగాని సభవారు నిర్ణయములు గావింపజాలరని తెలియుచున్నది.

(యు. ప్రె.)

### కిరణ శంకరరాయ్‌గారికి ఆహ్వానము

వార్ధా, సెప్టెంబరు 9:—

బెంగాలు నాయకుడగు శ్రీయుత కిరణశంకరరాయ్‌గారు వార్ధా రావలెనని కాంగ్రెస్ మహాధ్యక్షుడు తంతిమూలకముగా కోరెనని తెలియుచున్నది. బెంగాల్ కాంగ్రెస్ వ్యవహారముల సందర్భములో ఆయన ఆహ్వానింపబడెను.

### నాయకులతో కాంగ్రెస్ అధ్యక్షుని సంభాషణలు

శ్రీయుతులు హరికుమారచక్రవర్తి, సురేష్ ఘోష్, మహారంజన్ గుప్తా, సతీష్ సేనుగారలు వర్కింగ్ కమిటి సభయైనతరువాత కాంగ్రెసు మహాసభాధ్యక్షునితో ఒక గంటసేపు మాట్లాడిరి. సామాన్యముగా దేశ స్థితి గతులును, డిఫెన్సాయ్ సమ్మెస్థితులు చర్చింపబడెనని తెలియుచున్నది. (యు. ప్రె.)

### ఆసాము వ్యవహారములు

వార్ధా, సెప్టెంబరు 9:—

ఆసాము రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ సహాయకార్యదర్శి లీలాధర బారువాగారు ఆసాము కాంగ్రెసు వ్యవహారములను గూర్చి వర్కింగ్ కమిటీవారియెదుట నివేదించిరి.

(అ. ప్రె.)

## వర్కింగ్ కమిటీ నిర్ణయము

### యునైటెడ్ ప్రెసువారి జోస్యము

వార్ధా, సెప్టెంబరు 9:—

గాంధిమహాత్ముడు సత్వితగాను మార్గము నొకదానిని చూపునా? స్వయముగా నాయకత్వమువహించునా యని యిచ్చట సమావేశమైన నాయకశ్రేష్ఠులు తమ మనములలో తలపోయుచున్నారు. తమ కంటె చాల బలవంతుడగు శత్రువు నెదుర్కొని పోలెండువారు ధైర్యసాహసములతో పోరాడుచున్నందుకు వర్కింగ్ కమిటీవారు పోలెండు నభినందించునట్లును, ఇంగ్లాండు, ఫ్రాంసు పోలెండుసహాయమునకు వెళ్లనందుకు గూడ అభినందించునట్లు కనబడుచున్నది. పోలెండువిషయమై యవలంబించుచున్న పద్ధతినే ఆంగ్లదేశము ఇండియావిషయమై అమలు చేయవలెనని కాంగ్రెసువారు కోరుచున్నా రనియు, వెంటనే ఇందుకై ఇంగ్లండు చర్య గైకొనవలెననియు తీర్మానింపవచ్చునా మరియు అవసరమైన చర్య గైకొనుటకు వర్కింగ్ కమిటీవారు సర్వాధికారమును గాంధిగారి కివ్వవచ్చును గూడను. తీర్మానము గాంధిగారిచే వ్రాయబడునని గూడా తెలియుచున్నది.

## బోసు అభిమానుల ప్రదర్శనము

### కాంగ్రెస్‌మహాసభాధ్యక్షుని వాగ్దానము

వార్ధాగంజి, సెప్టెంబరు 9:—

వర్కింగుకమిటీసభ జరుగుచుండగా ఫార్వర్డు బ్లాకుయెడల అభిమానము గలవారు చాలమంది ఊరేగింపుతో నేట్ జమ్నాలాల్ బజాజ్ గారి యింటికివెళ్లి అచ్చట సుభాష్ బోసు కు జై మున్నగు కేకలు వేయుచు, ఇండియాప్రభుత్వముతో రాజీచేసుకొనవలదని యరచుచుండిరి. వర్కింగు కమిటీ జరుగుచుండెననియు, వారేమైన అధ్యక్షునికి చెప్పింపదలచుచో ఆమాటలు అధ్యక్షున కందజేయబడుననియు తెలుపబడగా తాము స్వయముగా కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని చూడ గోరుచుండిరని వారు చెప్పిరి. ఈవార్తను నేట్ జమన్ లాల్ బజాజ్ గారి కుమారుడు కన్యాలాల్ బజాజ్ గారు అధ్యక్షుని కందజేసిరి. సభ యైన తరువాత వారితో మాట్లాడెదనని రాజేంద్రప్రసాదుగారు వెళ్లి "మేము సమస్యను జాతీయదృష్టితోను అంతర్జాతీయదృష్టితోనుగూడ ఆలోచించుచున్నాము" అని వారికి చెప్పెను.

సభనుండి వెళ్లిపోయినవారిలో గాంధిగారు మొదటివాడు. గుమాలు మాదిరి కాకుండ యిప్పుడు ఆయన కొంతదూరము నడిచివెళ్లి తరువాత శివగానుకు కారుపై వెళ్లెను. ఖాన్ అబ్దుల్ గఫూరు ఖాను గారు ప్రక్కనడుచుచుండగా మహాత్ముడు వెలుపలినిలుచున్నదుకు వచ్చెను. అప్పుడు ఫార్వర్డుబ్లాకు అభిమానులు ఆయన దృష్టిపథమున బడిరి. ఆయన జనసమూహముగాంచి దూరహాసము గావించుచు నిటుదాటివెళ్లెను. నిటుపట్ట జనసమ్మర్దము హెచ్చుగానుండెను. గాంధిగారును, ఖ్రిస్టియన్ గాంధిగారును కనపడగానే జనులు ప్రక్కకు సరిలిరి. ఇరువురు గాంధులనగా, కారు మతవెంట రాగా ముందుకువెళ్లిరి. జనసమూహములో చాలమంది గాంధితో కొంతదూరము వెళ్లిరి. కాని చాలమంది బాబు రాజేంద్రప్రసాదుకై వేచియుండిరి. ఫార్వర్డుబ్లాకు అభిమానులు చెప్పినమాటను రేపు మనస్సులో నుంచుకొనెదమని బాబు రాజేంద్ర ప్రసాదు గారు వాగ్దాన మొసంగెను. ప్రస్తుత స్థితిలో తమ ఉపన్యాసము చేయజాలకుండెను గనుక లేవ గదిలోనికి వస్తులకు జనసమూహమును సెలవడిగెను. తరువాత జనసమూహము జెడలిపోయెను.

(అ. ప్రె.)

## రాగూరుకు చీనావారి అభివాదనములు

### పండితనెహ్రూ నివేదించుట

కలకత్తా, సెప్టెంబరు 9:—

నేటి సాయంత్రము బి. ఎస్. ఆర్ మైలులో వార్ధాకు బయలుదేరుటకు పూర్వము పండిత జవహర్లాల్ నెహ్రూగారు డా॥ రవీంద్రనాథ టాగూరుగారిని కలసికొని చీనాలోస్థితిగతులను తెలిపెను. చీనాసర్వసేనాధిపతి జాగూరుకు పంపిన సందేశమును నెహ్రూగారు నివేదించిరి. పండిత నెహ్రూగారు వెళ్లిపోయిన తరువాత చీనాకొన్సులు జనరలు జాగూరు మహాకవిని దర్శించెను. (అ. ప్రె.)

## ఐకమత్య మవసరము

### యుద్ధము విషయమై నెహ్రూవైఖరి

### స్వాతంత్ర్యగమ్యస్థానమునే దృష్టి యందుంచుకొనవలెను

కలకత్తా, సెప్టెంబరు 9:—

ఐరోపా యుద్ధసందర్భమున భారతదేశము అవలంబింపగల వైఖరి విషయమై హిందూస్థాన్ స్టాండర్డువిలేఖరి యభిప్రాయ మడుగగా పండితనెహ్రూగారిట్లు చెప్పిరి:—

యుద్ధము విషయమై రంగూనునుండి యిదివరకే నేను ప్రకటనగావించియుంటిని. వర్కింగ్ కమిటీ సమావేశమై నిర్ణయము గావించువరకు అందు విషయమై నేనింక నేమియు చెప్పదలపను. వర్కింగ్ కమిటీ సభకు పూర్వము ప్రతివారు యిష్టమువచ్చినట్లు చెప్పుట మంచిది గాదని నా యుద్దేశ్యము. ఈ విషమస్థితిలో భారతదేశములో నందరును ఏకకంఠముగ మాట్లాడు టవసరము భారతదేశ మేమి చేయవలెను విషయమై సలహానిచ్చువారిపై యిప్పుడు చాల గొప్ప బాధ్యత కలదు. ఆ బాధ్యతను తేలికగా నెత్తుకొనుట అంగీకరించి, ఏవో కొన్నివాక్యముల నుచ్చరించి నిర్వహింపజాలరు. తాను కట్టుబడియున్న కొన్ని సిద్ధాంతములు కాంగ్రెసుచే స్పష్టముగా నిర్వచింపబడియే యుండెను. తామందరు అల్పమగు విభేదములమీద ఐకమత్యముతోను, గాంభీర్యముగాను వ్యవహరింపవలసి యున్నది. మేరువు వచ్చి మీదపడినను మనము ఆందోళన కెడమియ్యరాదు. సదా మనము స్వాతంత్ర్యగమ్యస్థానముచే దృష్టియందుంచుకొని దానికై ప్రయత్నింపవలెను అని పండితుడు చెప్పెను.

(అ. ప్రె)

### నెహ్రూగారు చీనా వైద్యదళమును కలుసుకొనలేదు

కలకత్తా, సెప్టెంబరు 9:—

కలకత్తాలో పత్రికావిలేఖరులతో మాట్లాడుచు చీనాకువెళ్లిన భారతవైద్యదళమును తాను చూడ వీలుకలుగనందుకు పండితనెహ్రూగారు చింతించెను. తాను వెళ్లినసమయము వారు 48 వ రూట్ సేనతో నుండిరనియు చంకింగునుండి అచ్చటికి వెళ్లుటకు రెండురోజులు పట్టు ననియు అనువచ్చెను. చీనా వైద్యదళములో నొకడు డా॥ దీష్ముఖ్జీ గారు తనతో లహాసోవరకు ప్రయాణము చేసెనని ఆయన చెప్పెను.

(అ. ప్రె)

## నేటి వర్కింగుకమిటీ సభ

వార్ధా, సెప్టెంబరు 10:—

కాంగ్రెసు వర్కింగు కమిటీ నేడుదయం 8-30 గంటలకుప్రారంభసమావేశ మయ్యెను. ఊరులో ఉన్న సభ్యులందరును, సుభాష్‌చంద్రబోసు, ఆచార్యనరేంద్రదేవు, జయప్రకాశ నారాయణ గార్లును హాజరైరి. ఎం. ఎస్. ఆనేగారు మధ్యాహ్నము వత్తురని కబురంపిరి.

గాంధిగారు రాలేదు. కాని మహాదేవ దేశాయిగారు జమ్నాలాలు బజాజుగారి రింటికివచ్చిరి. సభ జరుగుచున్నది. (అ. ప్రె.)

### ఫార్వర్డుబ్లాకు సభ

వార్ధా, సెప్టెంబరు 9:—

బోసుగారు వర్కింగ్ కమిటీసభనుండి తిరిగి వచ్చిన తరువాత ఫార్వర్డుబ్లాకు వర్కింగ్ కమిటీ సభ బోసుగారి బసలో జరిగెను. (అ. ప్రె.)

## షియా - సున్నీ మహాసభ

### 16 వ తారీఖున జరుగును

వార్ధా, సెప్టెంబరు 9:—

మౌలానా అబుల్ కలాం ఆజాదుగారిచే సమావేశపరుపబడిన షియా - సున్నీ మహాసభ మొదట 12 వ తారీఖున నిర్ణయింపబడెను. కాని ఆజాదుగారు కొన్నాళ్లవరకు పనిలో నుండుదు గనుక 16 వ తారీఖున నిశ్చితముగా జరుగునని ప్రకటింపబడినది. (అ. ప్రె.)

## శ్రీ అల్లూరి రామకృష్ణంరాజుగారి హత్యకేసు

### జామీను రద్దుపిటీషనులో వాదనలు ముగియుట

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 9:—

శ్రీ అల్లూరు రామకృష్ణంరాజుగారి హత్యకేసులో, ప్రస్తుతము జామీనుమీద బయటయున్న నిందితు లిర్వురూ యగు శ్రీ గన్నాబత్తుల రంగారావు, పెనుమత్స రామానుజరాజుగార్ల జామీను రద్దుచేయవలసినదని, ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరగు శ్రీ అనిశెట్టి రామారావుగారు దాఖలుచేసిన పిటీషనుపై పశ్చిమగోదావరిజిల్లా సెషన్సుజడ్జీగారగు శ్రీ ఎస్. ఎస్. నరసింహాచారిగారి ఎదుట వాదోపవాదములు ముగిసియుండెను. ఈ పిటీషనులో నిందితుల తరఫున వాదించుటకు ప్రత్యేకముగా మదరాసు న్యాయవాదప్రముఖులగు శ్రీ జయరామయ్యర్ గారు నే డిచటకు వచ్చియుండిరి.

ప్రభుత్వములో అసలీపరిస్థితులలో సెషన్సు జడ్జీగారు హైకోర్టువారొసంగిన జామీనును రద్దుచేయుట కధికారమున్నదా యను విషయమై యిరుపక్షములవారికినీ చాలసేపు వాదనజరిగెను. తరువాత, ప్రభుత్వము తరఫున అడిషనలు పబ్లికు ప్రాసిక్యూటరుగారు వాదించుచూ, ఈ కేసులో 10 వ సాక్షి యగు చీదెళ్ల ఈశయ్య అను నతను తిరిగి పోవుటను బట్టియే విడుదల పయి యున్న రంగారావుగా రాతని తిరుగదీసెనని స్పష్టముగ గన్పడుచున్నా దనియూ, రంగారావుగారు తన్ను సాక్ష్యము చెప్పవలదని బెదరించు చుండెనని ముందు ఈశయ్య హైకోర్టు వారి ఎదుట అఫిడవిట్టు ఇచ్చి యుండెననియు, తరువాత మరల యింకొక అఫిడవిట్టులో ఈ విషయము లేదనియూ, చివరకు విచారణరోజు ఉదయముగూడ తాను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుతో, ఒక విధముగా సాక్ష్యమిచ్చెదనన్నానని చెప్పి కోర్టులో అంతయూ వ్యతిరేకముగా మాట్లాడెననియు, పోలీసువారి ఒత్తిడివలన అవిధముగా చెప్పుచుంటినని అతడనినది నిజమైనా అంతకుముందీవిషయమై ఏ అధికారులతోగాని, ఆ ఉదయము తాను మాట్లాడిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుతోగాని చెప్పలేదనియూ, ఈ కారణమువలన రంగారావుగారు సాక్షులను తిరుగదీయుటా న్యాయము అమలుజరుగకుండ చేయుచున్నా రనియూ, రంగారావుగారు ధనవంతులు పలుకుబడికలవారనియూ వాదించిరి. ఇంకనూ మిగిలిన సాక్షులలో మరికొందరుకూడ లాయు ముందు పోలీసువారి ఎదుట చెప్పినదానికి, తరువాత కోర్టులో చెప్పినదానికి చాల తేడాగా, నిందితుల కనుకూలముగా చెప్పిన వాదించిరి.

రామానుజరాజుగారివిషయంలో ఈ కేసు అంతయూ పంచాయతీ బోర్డు తగాదాలవలన వచ్చినదనియూ, ఆ పంచాయతి బోర్డునకు నిందితుడు హెడ్ సమస్తాగా పనిచేయుచుండెననియూ, అతను కూడ సాక్షులను తిరుగ దీయుచుండెననియూ వాదింపబడెను.

నిందితుల తరఫున జయరామయ్యర్ గారు వాదించుచూ, చీదెళ్ల ఈశయ్య ఇచ్చిన రెండవ అఫిడవిట్టులో, రంగారావుగారు ఏకో తన స్నేహితులతో చెప్పగా వారు తనతో చెప్పిరని మాత్రము అఫిడవిట్టు యిచ్చెననియూ, ఇట్టి వినికిడి మాటలమీద అధారపడిన లఘిడవిట్టులను కోర్టువారసలు పరిగణింపకూడదనియూ, హైకోర్టువారు గూడ ఈవరలో సాక్షులను తిరుగదీయగలరను కారణముపై ఎన్నడూ జామీను నిరాకరింపలేదనియూ, ధనవంతుడు పలుకుబడికలవాడు ఏనయెడల ఆవ్యక్తియే స్వయంగా సాక్ష్యము తిరుగదీయవలసిన అవసరముండెననియూ, అనేకమంది స్నేహితులు బంధువులు ఆ పనికి యుండురనియూ అట్టి పరిస్థితిలో నిందితులను జెయిలులోవేసి వారిస్వాతంత్ర్యమును అరికట్టరూడ దనియూ, సాక్షులు తమకు వ్యతిరేకముగా చెప్పినందున నిందితుల జామీను రద్దుచేయవలసినదని పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు కోరుటకు వీలులేదనియూ వచ్చిరి.

ఉత్తర్వులు సోమవారంనాడు తెలుపబడును.

## బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 9 —

| | |
|---|---|
| మంచి 100 తులాలబంగారు | రూ. 58.0 0 |
| ఇంటికి వాడబడు (డ్యూటీతో) | 57-0 0 |
| విడత వాడబడు ,, | 57 0 0 |
| బంగారం తులాలు తగ్గుచు 1-8 | 41 6 0 |
| ఇంటికి వాడబడు (డ్యూటీతో) | 40 6 0 |
| రెండవ వాడబడు | 40 6 0 |

బొంబాయిపంటలు

బొంబాయి, సెప్టెంబరు 9.—

| | | |
|---|---|---|
| గోధుమలు | (జన) | రూ. 3 11 3 |
| అవిశెగింజలు | (మే) | 5.13 9 |
| తీరు పెనగలు | (డిబ్ర) | 33-15.6 |

(అ. ప్రె.)

## శ్రీ॥ శే॥ రెవరెండు ఉత్తమగారు

రంగూను, సెప్టెంబరు 9:—

రెవరెండు ఉత్తమగారు, నిన్నరాత్రి 1-30 గం. చనిపోయిరి. సుప్రసిద్ధ బౌద్ధసన్యాసియు, రాజకీయ నాయకుడును, కాన్పూరులో జరిగిన అ. భా. హిందూమహాసభాధ్యక్షులును అగు వీరి మరణమువలన బర్మాకు తీరని నష్టం కలిగినది. (అ. ప్రె.)

## ఐకమత్యావసరం

### అసఫాలీగారి సందేశము

### డేరాఇస్మేల్ ఖాన్ అల్లరుల విచారణసమాప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:—

భారతశాసనసభ్యులను అసఫాలీగారు గాంధిమహాత్మునకు, పండితజవహర్లాలు నెహ్రూకు, సర్దారు వల్లభాయిపటేలుకు, మౌలానాఅబ్దుల్ కలాం ఆజాదుకు యీ క్రిందివిధంగా తంతివార్త బంపిరి:—

"ఇప్పుడే పరిహద్దులకుండి తిరిగి వచ్చితిని. దేశమంతా ఒకటిగానుండేటట్లుచేయవలెనని ప్రార్థన. ఒకటే కార్యక్రమాన్ని నడుపుటకు కొయిలిమను మంత్రి వర్గాలను, కొయిలిమను కౌన్సిలును నిర్మింపవలెను. ఏకాభిప్రాయము కలిగేవరకు అందరికి అందుబాటుగా నుండేచోట వర్కింగు కమిటీ సభ నిరంతరం గాజరపండి. అన్ని పక్షముల నాయకులను ఆహ్వానించండి. దేశమంతా ఒకటిగా నుండడానికి ముస్లిం లీగునాయకులను గూడా పిలవటం అవసరం"

### డేరాఇస్మేలు విచారణ

డేరాఇస్మేలుఖాన్ అల్లరుల విచారణ పూర్తి అయి నిన్ననే అసఫాలీగారిక్కడకు వచ్చిరి. విచారణ సాక్ష్యం తీసుకోటం 6 వ తేదీతో ముగిసింది. ఈకమిటీ 13 మంది అనధికారసాక్షులను, 22 మంది అధికారసాక్షులను విచారించెను. ఇంకా వ్రాతపూర్వాలములు పుచ్చుకొనెను. విచారణ 25 రోజులు జరిగెను. తిరిగి అక్టోబరులో సమావేశమై నివేదిక తయారుచేసెదరు. ఈ కమిటీలో అసఫాలీ గారు, హుకుంచందు (పెషావరు) గారు కలరు. (అ. ప్రె.)

## లక్నో మిల్లుల సమ్మె

లక్నో, సెప్టెంబరు 9:—

ఆర్. జి. కాటన్ మిల్లులోని పనివాళ్లు 130 మంది నిన్న పనిమానిరి. కొందరు పనివాళ్లు కట్టుబాటుకు లోబడియుండక పోయినందువల్ల కొందరు పనివాళ్లను డిస్మిసుచేసినందువల్ల యిట్లు చేసిరి. పనివాళు సంపులుగాఉండి పోకపోతే పోలీసువారిని పిలిపించి పంపివేయవలసివచ్చెను.

(అ. ప్రె.)

## డా॥ ముత్తుగారు

### యుద్ధసమయమున ప్రయాణవిశేషములు దెల్పుట

మదరాసు, సెప్టెంబరు 9:—

డా॥ సి. ముత్తుగారు క్షయరోగ చికిత్సా నిపుణులు, భార్యతో గూడ నేడు ముంబాయను స్టీమరుపై ఇంగ్లాండునుండి వచ్చిరి.

వారు యుద్ధము ప్రకటింపబడిన నాడు తమ స్టీమరు మధ్యధరాసముద్రమునం దుండెననియు, బ్రిటిషు నౌకా దళాధికారులు ఇండియా సముద్రమార్గము కాపాడుటకు చాల శ్రద్ధ వహించుచున్నారని తెలిపిరి. ముంబాయందు 300 లకు పైగా ఇండియాకూడు ఆస్ట్రేలియాకూడు వచ్చే ప్రయాణీకులు గలరు. కెప్టెను ఆఫీసరులు పర్యవా స్టీమరుపైన నిలిచి కాపలా కాయుచుండిరని డా॥ ముత్తుగారు తెలిపిరి.

(అ. ప్రె.)

## ఇనుకసంచుల గిరాకి

### ఇండియాప్రభుత్వము 600 లక్షలు కొనుట

కలకత్తా, సెప్టెంబరు 9:—

600 లక్షల గోనె సంచులను, 20 లక్షల గజముల హెస్సియనులను కావలెనని ఇంగ్లాండు జూటు మిల్లుల సంఘాధ్యక్షునికి ఇండియాప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ఇవి రెండునెలలో తయారు కావలెననియు, ధర నికరముగ నుండవలెనని కూ కోరిరి.

ఈగిరాకి పనుపరించి జనము, హెస్సియనుల, ధరలు బాగా పెరిగెనని. (అ. ప్రె)

### శ్రీ॥ శే॥ మాణిక్యనేని మదల్యాను

తెనుగూరు, సెప్టెంబరు 9:—

శ్రీ మాణిక్యనేని మదల్యాను గారు, మైసూరు సంస్థానంలో ప్రముఖులు, మిల్లియజమానులు 62 వీరు నేడు సాయంకాలం చనిపోయిరి.

(అ. ప్రె.)

కరాచిలో ప్రచురింపబడుచున్న మాసపత్రిక "ఎన్సల్సియరు" ఇకనుండు మదరాసులో గూడ మను అందుకో. వారిచే ప్రచురింపబడును. జె.పి. వాస్వాని బి. ఎస్. గారు దీనికి సంపాదకులుగ నున్నారు. (యు. ప్రె)

## లండను మార్కెట్టు

(యూ. ప్రె. టెలి)

లండను, సెప్టెంబరు 9:—

యుద్ధపరిస్థితులవలన బ్యాంకులలో అప్పు దొరుకుట కష్టమయ్యెను. తరువాత వ్యాపారము కొంత నిలుకడజెంది బ్యాంకులు బిల్లులను గైకొనెను. అందువలన ప్రభుత్వము మార్కెటులో పెట్టిన 5 కోట్ల ట్రెజరీ బిల్లులు 3 పౌను 12 షిలింగుల వట్టంతో వ్యాపారం జరిగెను. వాల్‌స్ట్రీటు నిలుకడతో ముగిసెను.

(రూటరు)

## కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 9:—

నారమరలలో లాభనిర్ణయమువలన ధరలు మొదట కొంత మందిగించి తరువాత పెరిగెను. జాస్టులో ప్రత్యేక విశేషమేమి లేక వ్యాపారము కొంత బాగాజరిగెను. తేయాకులను ఆడిగేవారు లేకుండిరి. మిశ్రమములందు లాభనిర్ణయమువలన స్పెక్యులేటివు వాటాలు కొంత మందగించెను. ఇతరపారిశ్రామిక వాటాల ధరలు కూడా కొంత తగ్గెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మందముగానే నున్నవి. (అ. ప్రె.)

## బొంబాయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్.)

బొంబాయి, సెప్టెంబరు 9.—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు ప్రారంభమున నిలుకడతోనుండి తరువాత లాభనిర్ణయమువలన తగ్గసాగెను. విద్యుచ్ఛక్తి వాటాలు మాత్రము కొద్దిగా అభివృద్ధిగాంచి నిలుకడతో ముగిసెను.

(అ. ప్రె.)

మారకము

| | |
|---|---|
| తంతివార్తా (తయారు) | ష. 1/5-29/32 |
| డిమాండు డ్రాఫ్టుబిల్లు | ష. 1/5-29/32 |
| న్యూయార్కు టి. టి. | 1/6-11/32 |

| | | |
|---|---|---|
| అస్థిరము | 243 | నామకార్థము |
| చురకు | 1-8 | 26-0-0 |

ఎప్పటికప్పుడు పోజరు వడ్డీ 1½%

## బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 9.—

దూది మార్కెటు రేపు సోమవారము నాడు మూయబడును.

బొంబాయి ప్రత్తిమార్కెటులో క్రోప్ (ఏప్రిల్-మే-1940) ప్రత్తిధర ఖ 188-0-0 లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర క్రిందివిధముగా ఉన్నవి:— రు. అ. పై

| | | |
|---|---|---|
| క్రోప్ జూలై-ఆగస్టు (1939) | | |
| ,, ఏప్రిల్-మే (1940) | 187-0-0 | |
| ఫ్యూచరు డిసెం-జనవరి 1940 | 172-12-0 | |
| బెంగాల్ డిసెం-జనవరి 1940 | 148-8-0 | |
| కోప్ (జూలై-ఆగస్టు) ఆత్యధికధర | 183-8-0 | |
| ,, అత్యల్ప ధర | 184 0-0 | |

## విదేశధరలు

(రూటర్ ప్రత్యేకసర్వీస్)

(రూటరు) లండను, సెప్టెంబరు 9:—

| | కడపటిధర | తొలిధర |
|---|---|---|
| లండను బంగారు | 21.5.16 | Marcket Closed |
| బాయిలా | 21-5/16 | ,, |
| కొన్సోలిడేటెడ్ బంగారు ఖ. 8-8-0 | | ,, |

లండను మారకము

లండను, ఆ సెప్టెంబరు 9:—

| తంతివార్త | కడపటిధర | తొలిధర |
|---|---|---|
| లండను - న్యూయార్కు | 4 02/4.06 | 4.02/4.03 |
| లండను - జ్యూరిచు | 176/177 | 176/177 |
| ,, స్టాక్‌హోలు | — | — |
| ,, మాడ్రిడ్ | — | — |
| ,, బాంబాయి | 4 35/4.39 | 4.32/4.36 |
| ,, బ్యూనస్ ఐరిస్ | 7 57/7.64 | 7.57/7.64 |
| ,, బ్రిస్బేన్ | 23.67/23.97 | 23 80/23.80 |
| ,, సింగపూర్ | — | — |
| ,, బటేవియా | 17 87/18.05 | 17.86/ 8.04 |
| ,, బొంబాయి (బా) | 1/5 29/32 | 1/5-29/32 |
| ,, బొంబాయి (వి) | 1 5 31/32 | 1 5 31/32 |

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ సెప్టెంబరు 10 తేది ఆదివారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు

# ధరలకంట్రోలు

—(*)—

## రాష్ట్రప్రభుత్వముల కధికారము

### భారతప్రభుత్వ ప్రకటన

### రాష్ట్రములందు చర్యలు

(అ. ప్రే)

సిమ్లా, సెప్టెంబరు 8:—

ఈక్రింది మరతులతో రాష్ట్రప్రభుత్వములకు, చీనా కమిషనర్లకు ధరల కంట్రోలు చేయు అధికారము ఇస్తూ, అసాధారణ గెజెటు ప్రకటింపబడినది:—

(ఎ) ఈ అధికారము ప్రజల కావశ్యకములైనవి. అనగా మందువస్తువులు, ఆహారపదార్థములు, ఉప్పు, కిరసనాయిలు, చౌకరకం నూలు బట్టలు మొదలగువాటివిషయంలోనే చలాయించవలెను

(బి) మందువస్తువులు, ఉప్పు, కిరసనాయిలు కాక తదితరమైన దిగుమతి వస్తువులను, కేంద్రప్రభుత్వంవారియందు అనుమతి లేనిదే ఉత్తరువునిక్రిందికి తీసుకొని రాకూడదు.

(సి) ఉత్తరువులు ఈ క్రింది ఘట్టాలలో ప్రతి ఒకటినీ వర్తించును. ఉత్పత్తిదారుడు, దిగుమతిదారుడు విక్రయించునపుడు, మొత్తం వ్యాపారములో ప్రతిఘట్టమునుపుడు, చిల్లరవిక్రయమప్పుడు

(డి) పై ఘట్టాలలో ఎక్కడగాని చార్జీచేసిన ధరను ఆ ఘట్టంలో 1939 సెప్టెంబరు1నాడు ఉండినధరకు పైగా నూటికి 10రంతులు తక్కువ కనీసానికి ఉత్తరువులతో జేయరూపడు. (అనగా, సెప్టెంబరు 1 నాటి ధరలకు నూటికి 10వంతులు పైగా నున్నచో ఉత్తరువులు అమలుచేయవలెను)

వివరణ

ఇందుసరించిన పత్రికలకు నోటు ఇలా తెల్పుచున్నది:—

ఇండియా సంరక్షణ రూల్సుక్రింద, ధరలను కంట్రోలుచేయు అధికారములను రాష్ట్రప్రభుత్వముల కిచ్చుటలో, కంట్రోలువిధానమును అన్ని వ్యాపారఘట్టములకు, ఉత్పత్తిదారుల మొత్తం వ్యాపారస్థుల ధరలను, చిల్లరవర్తకుల ధరలను పర్యవీక్షణక్రింది దెచ్చునట్లు విస్తరింపబడినదని గమనించియుందురు.

ధరల కంట్రోలు ఏర్పాటుచేయు పరతులను విధించుటలో, ఇప్పుడున్న వ్యాపారపద్ధతి (అందులో చిల్లరవర్తకము చాలా ముఖ్యమైనది) లో అకస్మాత్తుగా, తగినంత ఆలోచనలేకుండ తారుమారు కలిగినయెడల, తీవ్రమైన ఫలితం కలుగగలదని ఇండియా ప్రభుత్వంవారు జ్ఞాపకమంచుకొన్నారు. ఇందువల్ల, చిల్లరదుకాణాలు తమ సరకును మళ్లీ తెప్పించుకొనే మొత్త వ్యాపారస్థులకు ధరల పరిమితి వర్తించకుండా, ఆ చిల్లరదుకాణాల ధరలను నియమించుట తెలివితక్కువయేగాక అన్యాయం కూడాను. ఆహారధాన్యాలు మొదలగువాటి మొత్తం ధరలు ఎక్కువపెరగడానికి కారణం లేనేలే దని ఇంతకుపూర్వమే స్పష్టముచేయబడినది. కొన్ని ప్రాంతభాగాలలోతప్ప అన్నిచోట్ల సరకునిలవ మామూలుగానేఉన్నది. యానపౌకర్యాలు మృదువుగానేసాగుతున్నాయి. పేరాసగలవారు తర్వాత చాలాలాభాలు పొందుదామని సరకు సప్లయిలేకుండ నిలిపివేస్తే, తమకును దేశానికి అపకారము చేసినవారవుతారు ఏలయనగా, ఎగుమతి చేయడానికిగాను ఆహారధాన్యాలను ఎక్కువగా కొనేఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు అంతేగాక ఇండియా స్వంతఅవసరములను తీర్చకుండా ఉండేసందర్భమున పైవేటు ఎగుమతులను కూడా నిషేధించడానికి ఉద్దేశించియున్నారు. జ్ఞాపకముంచుకొనవలసిన మరొక అతి ముఖ్య విషయ మేమనగా ఇండియారక్షణ రూల్సుక్రింద ధరలు కంట్రోలు చేసే ప్రభుత్వాధికారము, పైని కావసరములకుగాక "సంఘజీవనానికి అవసరమైన సరఫరాలు, సేవలు నిలుపుట"కు వినియోగింపవాని యున్నది. ఈ మాటలను ప్రజాబాహుళ్యానికి కేవలము అవసరమైన వస్తువులకు గాక, ఇతరములకు సంబంధించినట్లు అర్థము తీయుట అనుచితము.

ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడిన మందువస్తువులు, ఉప్పు, కిరసనాయిలు కాక, ఈ వర్గనకు పూర్తిగా తగిన ఇతర దిగుమతి వస్తువులు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల ఆ వస్తువులు ఇందులో చేర్చబడలేదు. అయినా, వాటిలో డబ్బా తినుబండారాలు, వాసనలు, టాయిలెటు వస్తువుల వంటి వానిని గురించే పత్రికావార్తలలో గట్టిగా ఫిర్యాదు చేయబడినది. అలాంటి వస్తువుల ధరలు హెచ్చించడము కొంతవరకు స్వాభావికచర్య - ఇంతకుపూర్వం విస్తారంగాకొనేదానికి సపలజమైనదుంగు. ఈ విషయంలో ప్రజల కివ్వదగు మంచి సలహా ఇంతకుపూర్వమే బొంబాయి ప్రభుత్వం వారొక పత్రికా ప్రకటనలో ఇచ్చియున్నారు. అది యేమనగా ప్రజలు ఎక్కువ సరుకు నిలవయుంచుకొనే ప్రయత్నము మానవలెను. చాలా ఎక్కువ ధరలు చెప్పినట్లయిన, సాధ్యమైనంతవరకు, కొనడం వాయిదా వేయవలెను.

## వస్తువుల ధరలు అనవసరముగా పెంచుట

### వర్తకులకు మదరాసు ప్రభుత్వము హెచ్చరిక

మదరాసు, సెప్టంబరు 9:—

మదరాసు ప్రభుత్వము ప్రచురణ శాఖా మంత్రివర్గము యీ క్రింది ప్రకటన గావించుచున్నారు.

ప్రస్తుత యుద్ధ పరిస్థితులను అవకాశముగా గొని రాష్ట్ర మంతటను వర్తకులు వస్తువుల ధరలను పెంచి అన్యాయముగా లాభము పొందవలెనని యత్నించుచున్నారని వార్తలు అందుచున్నవి. ఈ ధరలు హెచ్చుదల ఆహారపదార్థములు, మెడికలు వస్తువులు కిరసను నూనె యిరతి వస్తువులలో కన్పించుచున్నవి. కిరసను నూనె టోకు ధర ఏ మాత్రము పెరగక పోయినను వర్తకులు కొన్ని స్థలములందు దాని ధర పెంచి అమ్ముచున్నారు. ధరలను అక్రమముగా పెంచుటను నిషేధించే విషయమున మదరాసు ప్రభుత్వము వాణిజ్య సంస్థలతో ఆలోచించి 1939 సం॥ దేశరక్షణ నిబంధనలలో 81 వ నిబంధన అనుసరించి వస్తువుల ధరలు హెచ్చుకాకుండ జేయుటకు చర్య కైకొన ప్రభుత్వము ఉద్దేశించుచున్నది. ఆ నిబంధన ప్రకారము సెప్టెంబరు 1 వ తేదీ నుండిన ధరలకు పైగా ఒక పరిమాణముకంటె వర్తకులు ధరలు పెంచేయుచు అట్టివారికి 3 యేండ్ల శిక్షయు, నిర్ణయము లేని మొత్తము జరిమానాయు విధింప వచ్చును. వర్తకులు యీ నిబంధన అతిక్రమించిన శిక్షార్హులు గదురును వివయము గుర్తించి వారు జాగ్రత్తతో ధరలు అనవసరముగా పెంచనుండా వ్యాపారము సాగించవలెనని జిల్లా అధికారులు ప్రజలకు బాగా తెలుపవలెను.

## బావనగరులో కెమిస్టు దుకాణాల సీలుచేయుట

(అ. ప్రే. స్పెషలు)

భావనగరు, సెప్టెంబరు 8:—

ధరలను విపరీతంగా హెచ్చించడమును అవకాశానికిగాను నగరంలోని అన్ని కెమిస్టుల దుకాణాలను భావనగరు సంస్థానాధికారులు సీలుచేసివేసినారు. కెమిస్టులసంఘమువారు దివాను, మెడికల్ ఆఫీసరువద్దకు తమసంఘ మేవిధంగా సహాయముచేయగలదో తెలుసుకొనుటకు వెళ్లుచున్నారు.

పెట్రోలు అమ్మకము కంట్రోలు అమలుజరుపబడినది. అద్దెమోటారుకార్లకు దినానికి ఒక డబ్బామాత్రం ఇవ్వబడును.

## యు. పి. ప్రభుత్వనిశ్చయం

(అ. ప్రే. స్పెషలు)

లక్నో, సెప్టెంబరు 8:—

అధికలాభాలు తీసుకొనుటను మాన్పడానికి తీవ్రచర్య తీసుకొనుటకు యు. పి. ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఈసందర్భంలో, ఏమందువస్తువులు, శీఘ్రపనిముట్లు ధరలు, పంపకము కంట్రోలుచేయవలెనో ఒక కమిటీవారు తెలిపియున్నారు.

ఇండియా సంరక్షణ ఆర్డినెన్సులోనినిబంధనలను తెలపడానికి జిల్లా తహసీలు ప్రధానస్థానాలలో ముఖ్యకార్యకుల సభలు సాధ్యమైనంత త్వరలో జరపవలసిందని జిల్లామేజిస్ట్రేటులకు ఉత్తరువు లప్పుడే ఇవ్వబడినవి. మామూలుధరల మార్పులలో ప్రభుత్వంజోక్యం కలగజేసుకొన దలచలేదు. వివిధవర్తకులు స్వయంగా ధరలు నిర్ణయిస్తే బాగుంటుందని ప్రభుత్వంవారి అభిప్రాయము. కాని అవసరవస్తువుల ధరలను విపరీతంగా పెంచి అధికలాభాలను పొందుటకు మాత్రం మాన్పడానికి ప్రభుత్వంవారు కృతనిశ్చయులై యున్నారు. అధికలాభాల వ్యవహారం సాగుచున్నట్లయిన తక్షణమే చర్యతీసుకొన వలసిందనిజిల్లామేజిస్ట్రేటులకు తెలపబడినది.

యు. పి. లో అందరు జిల్లామేజిస్ట్రేటులు (అలహాబాదు, లక్నోలో తప్ప) ఆయా జిల్లాలో ప్రెస్సు అడ్వైజరుగా నియమింపబడినారు. అలహాబాదులో లక్నోలో కమిషనర్లు స్పెషలు ప్రెస్సు అడ్వైజర్లుగా నియమింపబడిరి. రాష్ట్రప్రెస్సు అడ్వైజరు డి. పి. ముఖర్జీ గారు, ప్రభుత్వమునకు తమ సహకారము ఇవ్వవలసిందని పత్రికలను కోరుచున్నారు.

## సింధు ప్రభుత్వ ప్రకటన

(అ. ప్రే. స్పెషలు)

కరాచీ, సెప్టెంబరు 8:—

నిత్యం వాడుకొనే సామాన్య వస్తువుల, (మందులు, ఉప్పు, కిరసనాయిలుతో సహా), ధరలను తక్షణమే నిలకడగా ఉండేటట్లు చేయడానికి తాము నిశ్చయించినట్లు సింధు ప్రభుత్వంవారు పత్రికలకు తెలుపుచున్నారు. తమ మామూలు అవసరాలకు ఎంతకావాలో అంతే కొనవలసిందనిన్నీ, కొనేటప్పుడు బిల్లులు అడగవలసిందనిన్నీ, యుద్ధానికి ముందుండిధరలకంటె ఎక్కువచార్జి చేయబడితే, రివిన్యూ కమిషనరుకు రిపోర్టుచేయవలసినదనిన్నీ, ప్రభుత్వంవారు సలహాయిస్తున్నారు. అదేవిధంగా, ఎవరైనా తమ మామూలు అవసరాలకంటె ఎక్కువగా కొనేట్లయితే, గత కొద్ది దినాలలో కొనియుండినట్లయితే, దుకాణదారులు ప్రభుత్వానికి తెలపవలెను.

వ్యవసాయ పంటలధర యుద్ధానికిపూర్వం చాలాతక్కువగా ఉండినది. ఆనాటినుండి విపరీతంకాకుండా ధరలుహెచ్చినాయని ప్రభుత్వంవారు గమనించినారు. అందువల్ల, అవి మరీ ఎక్కువైతేతప్ప, ఆ వస్తువులధరలను కంట్రోలు చేయుటకు ప్రభుత్వంవారు చర్యదీసుకొనదలచలేదు. అని ఆ ప్రకటన ఆఖరున చెప్పబడినది.

## సి. పి. ప్రభుత్వం వారి హెచ్చరిక

నాగపూరు, సెప్టెంబరు 8:—

నాగపూరులోనేగాక, రాష్ట్రమం దంతటా అవసరమైన వస్తువులలో వర్తకులు ధరలు విపరీతంగా హెచ్చుచేసి, అధికలాభాలు తీసుకొంటున్నారని ప్రభుత్వానికి గత కొద్దిరోజులలో రిపోర్టులు వచ్చాయి. బీదవారలకు అనవసరమైన కష్టం కలిగింది.

విపరీతంగా గాని, ఎక్కువగా గాని ధరలు ఛార్జి చేయడం ఇండియా రక్షణ ఆర్డినాన్సు క్రింద రెండు సంవత్సరముల కైదు, జుల్మానా కూడ విధింపదగిన నేరమని అందరికిని ప్రభుత్వంవారు స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నారు. ఈ హెచ్చరిక చేసిన తర్వాతనైనా, అధికలాభాలు లాగడం తక్షణ మానకపోతే నేరస్థులను వారంటు లేకుండ అరెస్టు చేయుటకు పోలీసులకు ఉత్తరువు ఇవ్వబడును. ఎక్కువధరలు తీసుకొన్నట్లయితే ఆ సంగతి సమీపంలో నున్న పోలీసు స్టేషనుకు గాని, పోలీసు ఉద్యోగికి కాని తెలిపితే, చట్టప్రకారం తగుచర్య తీసుకొనబడును- అని ఒక ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది (అ. ప్రే.)

## బీహారులో కమిటీ ఏర్పాటు

(అ. ప్రే. స్పెషలు)

పాట్నా, సెప్టెంబరు 8:—

వారంవారం ఆహారపదార్థాలు, ఇతర అవసరవస్తువుల ధరలు నిర్ణయించి, విపరీతాలు పొందడం నిలపడానికిగాను, ఇవాళ సదరు సదుడివిజనలు ఆఫీసరు అధ్రాపుగారి అధ్యక్షతను జరిగిన సభలో ఒక కమిటీ యేర్పాటు చేయబడినది. కమిటీలో వ్యాపారసంస్థలప్రతినిధు లున్నారు. వారంవారం ధరల పటాలు వీరు ప్రకటిస్తారు. సప్లయి స్థానాలలో ధరల కంట్రోలుచేయుటకు తత్క్షణ చర్యలు తీసుకొనబడినవి.

## జయపూరు సంస్థానచర్య

(అ. ప్రే. స్పెషలు)

జయపూరు, సెప్టెంబరు 8:—

మహారాజుగారి సూచన ననుసరించి, నిన్న జయపూరు సంస్థాన కొన్సిలువారు ఆహారపదార్థములు, ఇతరవస్తువుల ధరలు కంట్రోలుచేయుట గురించి ఆలోచించారు. ధరలు హెచ్చించినట్లయితే వాటినిగురించి మునిసిపలు కమిటీకి తెలుపవలసిందని ప్రజలు కోరబడిరి. పేరాశచర్యలు, ధరలు విపరీతంగా పెంచడం ఆపుటకు విద్యామంత్రి చర్య దీసుకొనవలసిందని కౌన్సిలువారు ఉత్తరువుచేసారు.

## ఒరిస్సా ప్రభుత్వ హెచ్చరిక

కటకం, సెప్టెంబరు 8:—

ఆహారపదార్థములు, ధాన్యములు, మందులు, ఇతర జీవితావసరములధరలను హెచ్చించగూడదని అందుకు సంబంధించినవారికి ఒరిస్సా ప్రభుత్వమువారు హెచ్చరిక జేయుచున్నారు. ఈ హెచ్చరిక గమనించక, ధరలుహెచ్చినట్లే, సందర్భానుగుణమయినశాసనమును చేయడానికి ప్రభుత్వంవారు నిశ్చయించియున్నారని ప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రే)

## శత్రువులకు ఎగుమతి నిషేధించుట

### ఇండియాప్రభుత్వ ప్రకటన

(అ. ప్రే.)

సిమ్లా, సెప్టెంబరు 8:—

ఇండియా రక్షణరూల్సులో 2 వ జానిలో నిర్వచించిన శత్రుదేశంలోని ఏ వ్యక్తికిగాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని పంపబడిన పంపుటకు ఉద్దేశింపబడిన ఈ క్రింది వస్తువుల ఎగుమతిని నిషేధిస్తూ, ఇండియా ప్రభుత్వ అసాధారణ గెజెటుప్రకటింపబడినది.

(ఏ) అన్నిరకముల ఆయుధములు, మందుగుండు, ప్రేలుడు వస్తువులు, కెమికల్సు, కెమికల్ యుద్ధంలో వుపయోగింపదగిన పనిముట్లు, వాటిని తయారు జేయడానికి, మరమ్మతు చేయడానికి యంత్రములు, వాటిఉపయోగానికి అవసరమును సౌకర్యమునుసైన వస్తువులు, ఆవస్తువులను తయారు జేయడానికి, ఉపయోగించడానికి అవసరమైన అనుకూలమైన వస్తువులు.

(బి) అన్ని విధములైన ఫ్యూయల్, వాటిని భూమిమీద, నీళ్లలో, విమానం మీద పంపడానికి అన్ని ఏర్పాట్లు, మార్గాలు వాటిలో భాగాలు వాటి వుపయోగానికి అవసరం, అనుకూలమైన పనిముట్లు, వస్తువులు, జంతువులు, వాటిని తయారు జేయుటలో వాడేవస్తువులు, ఆలాంటి వస్తువులను, సామగ్రిని వాడుటకు ఉత్పత్తి చేయుటకు అవసరమైనవి, అనుకూలమైనవి వస్తువులు.

(సి) అన్ని విధాలైన సాహచర్య మార్గములు పనిముట్లు, పరికరాలు, ఆయుధాలు, పటాలు, బొమ్మలు, కాగితాలు, ఇతరవస్తువులు, యంత్రములు, కాని విరోధి కార్యాలను సాగించడానికి అవసరమైన అనుకూలమైన కాగితాలు, వాటిని తయారు చేయుటకు, ఉపయోగించుటకు అవసరమైన, అనుకూలమైన వస్తువులు.

(డి) నాణెములు, బులియన్, కరెన్సీ, బుణసాక్ష్యము, ఇంకా లోహమువస్తువులు, ముద్రలు, ప్లేట్లు, యంత్రములుగాని, వాటి తయారుకు అవసరము అనుకూలమైన వస్తువులు.

(ఇ) అన్నిరకాల ఆహారము, ఆహారపదార్థాలు. మేత, బట్టలు, వాటిని తయారుచేయుటకు వస్తువులు, పరికరాలు, ముడిఉన్ని,

కస్టమ్సు కలెక్టరు ఇచ్చిన లైసెన్సుక్రిందతప్ప ముడి ఉన్నిని సముద్రంమీదగాని, భూమిమీద గాని బ్రిటిష్ ఇండియా వెలుపలికి తీసుకొని పోగూడదని ఉత్తరువు చేయబడినది.

## ఇండియాసంరక్షణరూల్సు

సిమ్లా, సెప్టెంబరు 8:—

ఇండియా సంరక్షణరూల్సుక్రింద అధికారం చలాయించగల సైనికాధికారుల లిస్టు అసాధారణ గెజెటులో ప్రకటింపబడినది.

### డిఫెన్సు కోఆర్డినేషను శాఖ

సిమ్లా, సెప్టెంబరు 8:—

ఈక్రింది ప్రకటన చేయబడినది:— డిఫెన్సు కోఆర్డినేషను శాఖ(మనుష్యబలం సెక్షను) సిమ్లాలో సెప్టెంబరు 8 మధ్యాహ్నం యాయబడిన్యూఢిల్లీలో 2-10-39 న తెరువబడును. ఢిల్లీ విలాసము:— డిఫెన్సు కోఆర్డినేషనుశాఖ దక్షణబ్లాకు ఇంపీరియల్ సెక్రటేరియటు న్యూఢిల్లీ.

## యుద్ధట్రాన్సుపోర్టు బోర్డు

సిమ్లా, సెప్టెంబరు 9:—

ఈక్రింది ప్రకటన చేయబడినది:— సప్లయి శాఖకు ప్రతియైన యుద్ధట్రాన్సుపోర్టుబోర్డు ఇండియా ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడుగా రైల్వేల చీఫ్ కమిషనరు సర్ గజ్రీరస్సెలుగారును, కార్యదర్శిగా హెచ్. రాన్సను ఐ. సి. యస్. గారును నియమింపబడినారు

రైలుతోడు సముద్రంమీద యానములను కంట్రోలు చేస్తూ కో-ఆర్డినేటు చేస్తారు.

## సచీను నవాబుగారు

### జన్మదినసదర్బారు మానుట

(అ. ప్రే.)

మూసు, సెప్టెంబరు 8:—

యుద్ధంరావడంవల్ల, సెప్టెంబరు 11న మూసులో ఏర్పాటుచేయబడిన సచీనునవాబుగారి జన్మదినసదర్బారు, అందుకు సంబంధించిన ఇతర విశేషాలు మానివేయబడిన దని పత్రికాప్రకటన చేయబడినది.

బ్రిటిషుఇండియాలో అమలులోనున్న ఈక్రింది చట్టాలు, ఆర్డినాన్సులు, సంస్థానంలో అమలుపరచునట్లు నవాబుగారు ఉత్తరువు చేసినారు:-(1) విదేశీయుల రిజిస్ట్రేషను చట్టము, (2) విదేశీయులపై నిర్బంధములు విధించు ఆర్డినాన్సు, (3) ఇండియాసంరక్షణ ఆర్డినాన్సు

## బియాంకమానో స్టీమరు

సిమ్లా, సెప్టెంబరు 8:—

మామూలు కాలంలో బొంబాయికి రాకపోయిన లాయడ్ ట్రిస్టినో స్టీమరు "కాంటి బియాం కమానో" స్టీమరు నడకగురించి ఇప్పుడు భోగట్టా వచ్చినది. సెప్టెంబరు 8 న ఆ స్టీమరు బటేవియాకు వచ్చినది గాని ప్రయాణీకులను దింపనీయలేదు. అతర్వాత అది సింగపూరుకు వెళ్లింది.

సింగపూరులో, ఇండియాకు వచ్చుచున్న రెండు బి. ఐ. స్టీమర్లలో 60 మందిపైగా ఇండియను ప్రయాణీకులు ఎక్కించుకొనబడిరి.

### నావికాదళరిజర్వులను పిలచుట

సిమ్లా, సెప్టెంబరు 8:—

మూడురకాల రాయల్ ఇండియను నావికాదళ రిజర్వుసైనికులు పిలువబడినట్లు తెలుస్తున్నది.

(అ. ప్రే.)

### యూరోపియనుల రిజిస్టరు

సిమ్లా, సెప్టెంబరు 8:—

యూరోపియనులు రిజిస్టరుచేసుకొనదగుకాలమును సెప్టెంబరు 29 వరకు పొడిగింపబడినట్లు 9-9-39 నాటి ఇండియా గెజెటులో ప్రకటింపబడినది.

## జర్మను డాక్టరును నిర్బంధములో నుంచుట

### అతనిభార్యకూడ అనుగమించుట

(అ. ప్రే.)

కంగ్రా, సెప్టెంబరు 8:—

మానోలికులూలోని లేడీలిలింగ్డను ఆస్పత్రిలో పనిచేయుచున్న జర్మనుడాక్టరు, అతని భార్య పోలీసులచే నిర్బంధంలో ఉంచబడిరి.

తన నివాసం వదలవలసిందని పోలీసువారు ఆ స్త్రీని అడగలేదు. కాని ఆమె తన భర్తతో అనుగమించడానికి ఇష్టపడింది.

## తంతి నోటీసు

(అ. ప్రే.)

బొంబాయి, సెప్టెంబరు 8:—

మళ్లీ తెలిపేటంతవరకు డారసలాం ద్వారా బెల్జియన్ కాంగో మార్గము మూయబడిన దని తంతిశాఖా నోటీసు ఇవ్వబడినది.

పోర్చుగలుకు తంతులు పంపేవారి బాధ్యత మీద తీసుకొనబడును.

మస్కటుకు పైవేటు తంతులు చాలా ఆలస్యమగును. బారను నుండి పోస్టు ద్వారా పంపవలసి యుండును.

## బీహారు ప్రెస్సు అడ్వైజరు

పాట్నా, సెప్టెంబరు 8:—

రాష్ట్రప్రెస్సు అడ్వైజరుగా యన్. సేనాపతిగారు నియమింపబడినారు. భీమనాథ మిశ్రగారు ప్రత్యేక ప్రెస్సు అడ్వైజరుగా నుందురు.

## ధరలు పెంచుట నేరము

### లక్నోలో రేడియోద్వారా తెలుపుట

లక్నో, సెప్టెంబరు 9:—

ధరలు పెంచి ఎక్కువ లాభములను అన్యాయంగా పొందరా దని జిల్లాఅధికారులు దుకాణదారులకు హెచ్చరిక జెలిపిరి.

అట్లు ధరలు పెంచి లాభంచేయుట కఠిన శిక్షార్హమగు నేరమని నిన్న సాయంకాలం రేడియోద్వారా ప్రకటించబడెను. (అ. ప్రే)

## కపుర్తల ఆర్డినెన్సులు

కపుర్తల, సెప్టెంబరు 9:—

ఇండియాప్రభుత్వంవారు గావించిన దేశరక్షణ ఆర్డినెన్సు కపూర్తలలోగూడ అమలు జరిపెదమని మహారాజాగారు ప్రకటించిరి.

నేడు కపుర్తలానేవలు మేజరు జె. సి. ఎస్. హుదేగారి నాయకత్వమున కవాతుచేసినవి.

(అ. ప్రే)

## ప్రొద్దుటూరులో ధరలు విపరీతంగా పెంచుట

—(*)—

### ప్రభుత్వ కంట్రోలు కోరుట

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 8:—

తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు జి. మధ్వనిరావు గారు ఇట్లు తంతి నిచ్చుచున్నారు:—

వస్త్రములు నూలు, ఆహారపదార్థాల ధరలను హెచ్చించి, అవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఆఖరుకు ఇక్కడి మట్టికుండలధరలు కూడ హెచ్చింపబడినవి. కంట్రోలు జేయవలసిందని మద్రాసు ప్రభుత్వంవారిని కోరుచున్నాము.

## వైస్రాయి ఉపన్యాసం విశేషమేమీ ఉండదు

### ఢిల్లీకి మార్పు

(ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, సెప్టెంబరు 8:—

ఇండియా ప్రభుత్వం ఢిల్లీకి మారుటకు నిశ్చయించిన తేదీలు సవరింపబడినట్లు తెలియుచున్నది. సవరింప బడిన ప్రకటన త్వరలో వెలువడును. సైనికశాఖలు, సివిలు కార్యాలయములు సెప్టెంబరు ఆఖరు వారమునందు ఢిల్లీ విడచి, అక్టోబరు 8 వ తేదీన ఢిల్లీలో పని ప్రారంభింపగలవు.

### అసెంబ్లీ

కేంద్ర శాసనసభ మరొక రెండువారములు అధికంగా జరుగును. యుద్ధం వచ్చుటచే యిదివరకు కన్న యీ సారి సైన్యం అత్యధికంగా ఢిల్లీ కేంద్రమునం దుంచబడును. సైన్య కార్యాలయములు అన్నియు ఢిల్లీలోనే యుండును. పనిసులభ మగుటకు యిట్టి యేర్పాటు చేయబడెను. ఢిల్లీకి వచ్చు ఉద్యోగు లందరకు నివాసములకు యిండ్లు ఏర్పాటు చేయుటకు ప్రయత్నించుచున్నారు. అవసర మయితే ప్రైవేటు భవనములు గూడ అద్దెకు తీసుకుందురు. కొందరు సంస్థానాధీశులు తమ స్వంత భవనములను ప్రభుత్వమువారు అవసరమయితే ఉపయోగించుకొనవచ్చునని తెలియజేసిరి. అందుచే యీ శీతకాలము నందుండు జనసంఖ్య యీసారి చాల తగ్గిపోవును.

### వైస్రాయి ఉపన్యాసం

వైస్రాయిగారు అసెంబ్లీలో సోమవారం నాడు ఒసంగనున్న ఉపన్యాసం దీర్ఘముగ నుండదు. ఒకగంటలోపునే ముగించెదరు. బ్రాడుకాస్టు ఉపన్యాసంలో తెలిపినట్లుగా దేశీయులందరికి విన్నపము ప్రకటించెదరు. చెప్పకోదగ్గ విశేషము లేమియు ఉండవు. నరేంద్రుల ఫెడరేషను అంగీకారపత్రముల గూర్చి గూడ యిపుడేమియు చెప్పరు. కొంతకాలం వరకు వైస్రాయిగారు ఏమియు యీ విషయం చెప్పజాలకుందురు.

అత్యవసరమగు జడ్జటు ప్రభుత్వంవారు తయారు చేయుచున్నారను వార్త రూఢికాలేదు. యుద్ధం వచ్చునని బడ్జటు తయారు చేసుకొన్నపుడు తలంచలేదు. కొవుత ఆర్థికశాఖవారు అవసరమయిన సరకు సేకరించుటకును, ఖర్చులు తగ్గించుకొనుటకును తగు ఏర్పాటులు చేయుచున్నారు. కాని అసెంబ్లీ ప్రత్యేక సమావేశం చేయుటగాని, ప్రత్యేక బడ్జటు దాఖలు చేయుటగాని జరుగదు. మామూలు పనులు చెడకుండ యుద్ధమునకు అవసరమగు ఏర్పాటులు చేసిరి. పరిశ్రమల పరిశోధనశాఖ మున్నుసశాఖలు కొన్ని కొన్ని నిలిపివేసి, యుద్ధావసరముల విషయమున శ్రద్ధ వహించెదరు.

## బెంగాలు కాంగ్రెసు

### సభ్యుల చేర్చుటకు గడువుకోరుట

కలకత్తా, సెప్టెంబరు 9:—

వరదల వలన కాంగ్రెసు సభ్యులను చేర్చుటకు నిరోధము కలిగినందున, 15 దినములు ఎక్కువ గడువొసంగవలెనని బెంగాలు రాష్ట్రకాంగ్రెసు సంఘంవారు కాంగ్రెసు అధ్యక్షులగు డా॥ రాజేంద్ర ప్రసాదుగారిని కోరుచు తీర్మానించిరి. (అ. ప్రే)

## యుద్ధవార్తలకోసం ప్రజల ఆదుర్దా

ఏలూరు, సెప్టెంబరు 8:—

ఉదయం ఎనిమిది అయ్యేసరికి పత్రికలకొరకు ప్రజలు రైలుస్టేషను చుట్టవేస్తున్నారు. పేపరు కుర్రవాళ్లు ఊళ్లోకి వచ్చేసరికి ఉత్తరచేతులతో వస్తూవున్నారు. అందులో ముఖ్యముగా ఆంధ్రపత్రికకోసం మరీ అల్లల్లాడి పోతున్నారు. పనిపాటలు లేని తీరికకాలమేమో పల్లెటూళ్లనుంచి పత్రికలకోసం ప్రజలు ఏలూరం వచ్చి పట్టుకుపోతున్నారు.

ఎక్కడ విన్నా, ఎక్కడ మాట్లాడుకొన్నా యుద్ధవార్తలు తప్ప ఇతరం కనిపించడంలేదు. (స్వ వి.)

## ధరలు పెంచుట

### 144 సెక్షను నిషేధాజ్ఞ

బన్ను, సెప్టెంబరు 9:—

ప్రజలు వాడుకొనే వస్తువుల ధరలను పెరగకుండ నిరోధించుటకై, జిల్లా మేజిస్ట్రేటుగారు 144 సెక్షను ఉత్తరువు జారీ చేసిరి. ఉత్తరువు వెంటనే అమలునకు వచ్చును. ఒక నెలవరకు అమలునందుండును. జిల్లా అంతట వర్తించును. డండోరా మూలముగ ప్రకటించబడెను. (అ. ప్రే)

Printed & Published by S. SambhuPrasad at the Andhra Patrika Press, 6 & 7, ThambuChetty Street, Madras.